


ఈనాడు కామారెడ్డి

సోమవారం 14 ఆగస్టు 2017 | 16 పేజీలు

పేరు మారినా... తీరు మారలే..!

☛ అంగన్‌వాడీ కేంద్రాల్లో పుచ్చిపోయిన కందిపప్పు, కుళ్లిన కోడిగుడ్లు

☛ పట్టించుకోని పర్యవేక్షణ కమిటీలు ☛ కార్యకర్తల ఇష్టారాజ్యం

కామారెడ్డి

చాలా కేంద్రాల్లో ఇదే పరిస్థితి ఉంది. కేంద్రాల్లోని ఆరోగ్యలక్ష్మి పథకంపై అధికారులు, పాలకుల పర్యవేక్షణ లేక అంతా అస్తవ్యస్తంగా సాగుతోంది.

ఇష్టం ఉంటే కేంద్రంలో తినొచ్చు. లేదంటే ఇంటికి వెళ్లిపోవచ్చు. పాలు పలుచగా ఉన్నా.. పప్పు రుచికరంగా లేకున్నా అడిగే పరిస్థితి లేదు. ఆహార పట్టిక అమలు **(మిగతా 7లో)**

మద్నూర్‌లోని పోచమ్మ గల్లీ ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న 73,74 అంగన్‌వాడీ కేంద్రాల్లో గత పదిరోజుల నుంచి పుచ్చిపోయిన కందిపప్పును వండి చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పెడుతున్నారు. ఈ రెండు కేంద్రాల్లో సుమారు 50 మంది చిన్నారులు, పది మంది గర్భిణులు, బాలింతలు ఉన్నారు. గత కొన్ని రోజులుగా పుచ్చిపోయిన కంది పప్పుతోనే అంగన్‌వాడీ కార్యకర్తలు భోజనం వండిపెడుతున్నా పర్యవేక్షణ చేసే వారు లేకపోవడంతో కార్యకర్తలు, సహాయకుల ఇష్టారాజ్యంగా సాగుతోంది.



జిల్లాలోని ఎక్కువ సంఖ్యలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పలుచని పాలు, సైజు తక్కువ, కుళ్లిపోయిన కోడిగుడ్లు పంపిణీ చేయడంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు వాటిని తినలేక పడేస్తున్నారు.



నాణ్యత లేకపోవడంతో నీటిపై తేలిన కోడిగుడ్లు





ట్రామాపై నీలి నీడలు

☛ ప్రమాద బాధితులకు బాసటేది..?

☛ సేవలు మెరుగుపడితే మేలు

☛ ప్రత్యేక వైద్యులు, సిబ్బంది నియామకాలు చేపట్టాలి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాద బాధితులకు బాసటగా నిలిచేందుకు ఏర్పాటు చేసిన ట్రామా కేంద్రం సేవలు గగనమయ్యాయి. ఈ విషయంలో యంత్రాంగం చొరవ చూపడం లేదు. ప్రమాదాల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలి. నూతన జిల్లాలో వైద్యపరంగా సేవలందించేదిశగా అడుగులు వేయాలి. కామారెడ్డిలో ట్రామాకేర్ కేంద్రం ఏర్పాటుచేసినా పూర్తిస్థాయిలో సేవలందడం లేదు. అరకొర సిబ్బందితో కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది, రూ.4.5 కోట్లతో ఏర్పాటు చేసిన ట్రామాపై నీలి నీడలు కమ్ముకొన్నాయి. కామారెడ్డి జిల్లాకేంద్రంలో ట్రామాకేర్ కేంద్రం ఏర్పాటైంది. భవన నిర్మాణం, పరికరాల ఏర్పాటు పూర్తి చేశారు. ఒక వాహనాన్ని సమకూర్చారు. రూ.4.5 కోట్లతో ఆధునిక హంగులను సమకూర్చారు. రోడ్డు ప్రమాదాల బారిన పడి ఆస్పత్రికి వచ్చే వారి **(మిగతా 7లో)**





ప్రభుత్వ అసమర్థతతోనే ఏకీకృతానికి అడ్డంకి: డీటీఎఫ్

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ అసమర్థతతోనే ఏకీకృత సర్వీస్‌రూల్స్‌పై న్యాయస్థానం స్టే ఇచ్చిందని డీటీఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు కామారెడ్డిలో ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. కేంద్రం ముందుకొచ్చి సర్వీస్‌రూల్స్ విషయంలో స్పందించిందన్నారు. తెరాస ప్రభుత్వం ఈ విషయంలో చేసిందేమి లేదన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చొరవ తీసుకోకపోవడం అన్యాయమన్నారు. సమష్టి ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు విజయరామరాజు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు దేవులా, ప్రతినిధులు గంగారాం, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేస్తాం

కామారెడ్డి: కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాలు, ఐకాస ప్రతినిధులపై ఈ నెల 11 తెరాస వర్గాలు దాడి చేయడంపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు శాసన మండలి విపక్షనేత షబ్బీర్ అలీ తెలిపారు. దాడికి సంబంధించి హెచ్‌ఆర్సీకి పూర్తి వివరాలు అందజేస్తామన్నారు.

దాడి ఘటనపై ఎమ్మెల్యే స్పందించాలి

కామారెడ్డి, న్యూస్‌టుడే: తెలంగాణ అమరవీరుల స్ఫూర్తి యాత్ర సందర్భంగా ఈ నెల 11న విద్యార్థి సంఘాలు, ఐకాస ప్రతినిధులపై జరిగిన దాడి ఘటనపై స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్ స్పందించాలని ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సందీప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాడి జరిగి 48 గంటలు దాటిన ఎమ్మెల్యే స్పందించటం లేదన్నారు. దాడి వెనుక ఎవరి హస్తం ఉందో సమగ్ర విచారణ జరిపించాలన్నారు. 30 పోలీసు యాక్టు పెట్టి విద్యార్థి సంఘాల నాయకులు కనిపిస్తే అరెస్టు చేసే పోలీసులు తెరాస నాయకులను ఎందుకు అరెస్టు చేయడం లేదన్నారు.

గర్భం దాల్చిన బాలిక

తిమ్మాపూర్(బీర్కూర్, న్యూస్‌టుడే: బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన 21 ఏళ్ల యువకుడు అత్యాచారం చేశాడు. ఆదివారం అధికారులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలికపై తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువకుడు పలుసార్లు అత్యాచారం చేయడంతో బాలిక గర్భందాల్చింది. ప్రస్తుతం ఆరు నెలలు. చికిత్స చేయించుకునేందుకు స్థానిక ఏఎన్ఎం,ఆశకార్యకర్త వద్దకు రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో వైద్యసిబ్బంది,, ఐసీడీఎస్ అధికారులు ఆ బాలికను ప్రశ్నించగా విషయాన్ని తెలిపింది. నిజామాబాద్ బాలికల సంరక్షణ గృహానికి బాలికను తరలించారు. బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఎదుట

రోడ్లు శిథిలం..
ప్రయాణం నరకం

కామారెడ్డి జిల్లాకేంద్రంలో రోడ్లు శిథిలమయ్యాయి. చిరు వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. నిజాంసాగర్ చౌరస్తా, ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఎదుట రోడ్డు అధ్వానంగా మారాయి. స్పందించి రోడ్లను బాగు చేయించాలని వాహనచోదకులు వేడుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం




నిజాంసాగర్‌చౌరస్తా సమీపంలో

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

భాజపా జిల్లా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి

సదాశివనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భాజపా జిల్లా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. సదాశివనగర్ మండలం ఉత్తునూర్‌లో ఆదివారం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. స్వరాష్ట్రం సాధించుకున్నాక కూడా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపకపోవడం బాధకరమన్నారు. సెప్టెంబరు 17ను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించని పక్షంలో భాజపా ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, తెదేపా యువకులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సంకరి విఠల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బడాల భాస్కర్‌రెడ్డి, నాయకులు శివ, రమేశ్, రవి, ప్రభాకర్, నర్సింలు, ప్రసాద్‌గౌడ్, భైరవ స్వామి, రాజాగౌడ్, విజయ భాస్కర్, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తునూర్‌లో మాట్లాడుతున్న బాణాల లక్ష్మారెడ్డి



ప్రియా 35 – ఫిదా

11:15, 2:15, 6:15, 9:10

ప్రియా 70 ఎంఎం – నేనే రాజు నేనే మంత్రి

11:15, 2:15, 6:15, 9:10

దర్శన్ – జయ జానకి నాయక

(11:15, 2:15, 6:15, 9:10)

శాంతి - లై

(11:15, 2:15, 6:15, రాత్రి 9:15)

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం



బంగారం 10 గ్రా (24 క్యారెట్స్) రూ. 29,600/-

వెండి (కిలో) రూ. 41,500/-



బర్డ్ లైవ్ : రూ.97 కిలో

విత్ స్కిన్ : రూ.143

స్కిన్‌లెస్ : రూ.165

– న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

సామాజిక మాధ్యమాల్లో ప్రచారం హోరెత్తాలి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: కేంద్రంలో, రాష్ట్రంలో భాజపాను అధికారంలోకి తీసుకొచ్చేందుకు సామాజిక మాధ్యమాల్లో ప్రచార కార్యక్రమాలను హోరెత్తించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాకేంద్రంలో భాజపా ఐటీ సెల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నవ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమన్నారు. 2019లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజా చైతన్యం అవసరమన్నారు. యువమోర్చా జిల్లా అధ్యక్షుడు జూలూరి సుధాకర్ మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీని విజయపథాన నడిపించేందుకు సామాజిక మాధ్యమపరంగా మరింత పురోగతి దిశగా అడుగులు వేస్తామన్నారు. ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. బూత్‌స్థాయిలో పార్టీ పటిష్ఠత అవసరమన్నారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిద్ధిరాములు, రాష్ట్ర నాయకుడు తునికి వేణు, ఐటీసెల్ జిల్లా కన్వీనర్ తిరుపతిరెడ్డి, ప్రతినిధులు రాంరెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వెంకటరమణ

సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా పోరాటం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని టీఎస్ మేసా జిల్లా అధ్యక్షుడు బషీర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబరు 1న సీపీఎస్ ఉద్యోగుల పక్షాన నిర్వహించే ఖిలాఫత్ దివస్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ప్రవేశ పెట్టాలన్నారు. నిర్బంధంగా వేతనంలో 10 శాతం, కరవుభత్యంలో 10 శాతం కోత విధిస్తూ జమచేసిన మొత్తాన్ని స్టాక్ మార్కెట్‌లో మదుపు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పింఛను విధానాన్ని కొనసాగించాలన్నారు. అన్ని జిల్లాల్లో తలపెట్టిన ఖిలాఫత్ దివస్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఓంకార్‌సింగ్, ఖదీర్, ఖయ్యూం, షకీల్, అజ్మత్ ఆరిఫ్, ఖాసీం, హసన్, సుగుణరాజ్, ఇమ్రాన్, హబీబ్, సాధిఖ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఎస్ మేసా జిల్లా అధ్యక్షుడు బషీర్



ఉత్సవాలకు ముస్తాబైన శ్రీకృష్ణ మందిరం

నేడు శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు

కామారెడ్డి సాంస్కృతికం, న్యూస్‌టుడే: జీవితం నవరస భరితం. నవరసాలు అంటే శాంతం, హాస్యం, అద్భుతం, భయానకం, వీరం, బీభత్సం, రౌద్రం, కరుణ, శృంగారం. ఈ తొమ్మిది అంశాలను మానవజీవితానికి అనుసంధానించాడు శ్రీకృష్ణుడు. చిన్ని కృష్ణుడిగా, గోపాలుడిగా, మురారిగా ఇలా అనేక దశల్లో అడుగడుగునా అద్భుతాలే చూపించాడు. గీతాసారాంశబోధనతో కర్తవ్య ధర్మాన్ని ఉపదేశించాడు. సోమవారం శ్రీకృష్ణుడి పుట్టిన రోజు. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణ మందిరాన్ని విద్యుత్తు దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉదయం శ్రీమాద్భాగవత గీతా పారాయణం, భజన కీర్తనలు, రాత్రి 12 గంటలకు ఊయల సేవ కార్యక్రమాలు ఉంటాయి. మంగళవారం అభిషేకం, భజన ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆలయ ప్రతినిధులు కోరారు.

ముఖ్యమంత్రి నిర్ణయం.. ఎరుకలకు వరం

మాచారెడ్డి, న్యూస్‌టుడే: అనాదిగా వస్తున్న పందుల పెంపకం అంతరించిపోతున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ఎరుకల సామాజిక వర్గానికి వరం లాంటిదని ఎరుకల హక్కుల ఐక్య సాధన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయికుమార్ పేర్కొన్నారు. మాచారెడ్డి మండలం పాల్వంచమర్రిలో ఆదివారం నిర్వహించిన మండల నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో సోదీ చెప్పడం.. బుట్టలు అల్లడం.. పందుల పెంపకం వంటి అనేక ఉపాధి అవకాశాలు ఉండేవని, ప్లాస్టిక్ వస్తువులు, జ్యోతిష్యం రావడంతో తమ సామాజిక వర్గం బతకడమే గగనంగా మారిందని పేర్కొన్నారు. ఇటీవల గ్రామాల్లో పందుల పెంపకాన్ని సైతం నిషేధించడంతో ఉనికే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి స్పందించి మండల యూనిట్‌గా పందుల పెంపకానికి సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించడం ఎంతో మేలు చేయనుందన్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా రాజు (ఇసాయిపేట), ఉపాధ్యక్షుడిగా నడిపి ఎల్లయ్య (భవానిపేట), ప్రధాన కార్యదర్శిగా రమేష్ (ఫరీద్‌పేట), సహాయ కార్యదర్శులుగా కిషన్ (చుక్కాపూర్), కోశాధికారిగా యాదగిరి (చుక్కాపూర్), కార్యవర్గ సభ్యులుగా నర్సింలు (ఎల్లంపేట), అంజయ్య (భవానిపేట), ఎల్లయ్య (లచ్చాపేట), శంకర్ (పాల్వంచ), పాపయ్య (ఇసాయిపేట), గౌరవాధ్యక్షుడిగా పెద్ద ఎల్లయ్య (భవానిపేట), సలహాదారుగా దుర్గయ్యలను ఎన్నుకున్నారు.



పాల్వంచలో మాట్లాడుతున్న కోనేరు సాయికుమార్

మొత్తం వాహనాలు:	నిత్యం రోడ్లపై తిరిగేవి:	ఇతర ప్రాంతాల నుంచి	పార్కింగ్ స్థలాలు	పేయిడ్ పార్కింగ్‌లు	భారీ వాహనాలపై ఆంక్షలు	ప్రధాన కూడళ్లు	ఎక్కువ రద్దీ ప్రాంతాలు	ట్రాఫిక్ సమస్య ఉంటున్న వేళలు
1.90 లక్షలు	1.10 లక్షలు	వచ్చేవి: 50 వేలు	లేవు	లేవు	లేవు	14	6	ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 8 గంటలు



పార్కింగ్ స్థలాలపై ఏదీ దృష్టి?

కేవలం పార్కింగ్ స్థలాలు లేకపోవటం వల్ల ట్రాఫిక్ సమస్యకు దారితీస్తోంది. గతంలో ఖలీల్‌వాడిలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో పేయిడ్ పార్కింగ్ ఏర్పాటు చేస్తామని నిజామాబాద్ నగర మేయర్ సుజాత ప్రకటించారు. దీనిపై పరిశీలన కూడా చేశారు. ఆ తర్వాత ఈ విషయమై చర్యలు చేపట్టలేదు. బస్టాండు, ఖలీల్‌వాడి, గాంధీచౌక్, కలెక్టరేట్ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయిస్తే బాగుంటుంది.

ట్రాఫికర్!

ప్రతి కిలోమీటరుకి వెయ్యి వాహనాలు దాటకూడదనే నిబంధన ఉంది. కానీ, నిజామాబాద్ మొత్తం చుట్టేసినా 10 కిలోమీటర్లు దాటదు. ఇక మొత్తం వాహనాలు 1.90 లక్షలు. దాదాపు 19 రేట్లు అదనంగా వాహనాలు నిజామాబాద్ నగరంలో ఉన్నాయి.



"ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఇదివరకు ప్రకటించారు. అన్ని కార్పొరేషన్ల పరిధిలో వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీకి ప్రధాన కారణమైన ఫుట్‌పాత్ వ్యాపారాన్ని కట్టడి చేయాలని సూచించారు."

నిజామాబాద్ నగరాన్ని వెంటాడుతున్న సమస్య

రోడ్లు ఆక్రమించి వ్యాపారం, వాహనాల పార్కింగ్

నిలువరించే చర్యలు తీసుకోవటంలో యంత్రాంగం వైఫల్యం

న్యూస్‌టుడే, ఇందూరు సిటీ

ట్రాఫిక్..! ఇప్పుడు ఈ మాట వింటేనే నిజామాబాద్ నగర వాసులు వామ్మో అంటున్నారు. నగరంలో ఎప్పుడు ఎక్కడ ట్రాఫిక్ స్తంభించిపోతుందో అని ఆలోచించాల్సి వస్తోంది. ఖలీల్‌వాడి, బస్టాండు, హైదరాబాద్ రోడ్డు, గాంధీచౌక్ ప్రాంతాల్లో తీవ్రత మరీ ఎక్కువ. దీనికితోడు పలువురు వాహనదారులు రోడ్లపైనే గంటల తరబడి వాహనాలు నిలుపుతున్నారు. కొందరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారు. దీంతో నలుదిక్కుల నుంచి ట్రాఫిక్ చిక్కులు ఏర్పడుతున్నాయి. తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన ట్రాఫిక్ పోలీసులు, నిజామాబాద్ నగరపాలక సంస్థ అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు.

10 వాహనాల్లో 5 ఆటోలే..

నగరంలో వాహనాల రద్దీ నేపథ్యంలో నిజామాబాద్ బస్టాండు సమీపంలో ఓ కూడలి వద్ద 'న్యూస్‌టుడే' పరిశీలన చేసింది. ఒకసారి సిగ్నల్ పడిన సమయంలో మొత్తం 20 వాహనాలు నిలిచాయి. ఇందులో 6 ద్విచక్ర వాహనాలు, 2 కార్లు, 2 ట్రాలీలు ఉంటే మిగిలిన 10 ఆటోలే ఉన్నాయి. సగటున ప్రతి పది వాహనాల్లో ఐదు ఆటోలే ఉంటుండటం గమనార్హం.

నడిరోడ్డుపైనే సామగ్రి

బస్టాండు రోడ్డు, గాంధీచౌక్, వీక్లిమార్కెట్ రోడ్డు, హైదరాబాద్ రోడ్లలో కొందరు రోడ్లను ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారు. బస్టాండు సమీపంలో బ్యాగుల దుకాణం వ్యాపారులు రోడ్డుపైకి వచ్చి మరీ వ్యాపారం చేస్తుండటం గమనార్హం. మొబైల్ దుకాణాల నిర్వాహకులు రోడ్లపైనే ప్రచార ఫ్లెక్సీలను పొద్దంతా ఉంచి వ్యాపారం చేస్తున్నారు. కొందరు టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు నడి రోడ్డుపైనే సామగ్రిని ఉంచి వ్యాపారం చేస్తుండటం విచిత్రం. ఇలాంటి వారికి నగర న్యూసెన్స్ యాక్టు కింద చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు పెడచెవిన పెడుతున్నారు.

పెరిగిన వాహనాలు

2010తో పోలిస్తే వాహనాల వినియోగం రెండింతలు అదనంగా పెరిగింది. నిజామాబాద్ నగరంలో గతంలో మొత్తం వాహనాల సంఖ్య 1.20 లక్షలు ఉండగా ప్రస్తుతం 1.90 లక్షలకు చేరింది. వీటిలో ద్విచక్ర వాహనాలు 80 వేలు, కార్లు 45 వేలు, ఆటోలు 10 వేలు, మిగిలినవి తదితర వాహనాలున్నాయి.

ఎవరి దారి వారిదే..

ట్రాఫిక్ నియంత్రణ చర్యల కోసం నిజామాబాద్ నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉంటుంది. అయితే వీరివురు ఎవరి దారి వారిదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కేవలం ప్రత్యేక సందర్భాలు, ప్రముఖుల రాకపోకల సమయంలో మాత్రమే ట్రాఫిక్ దారి మళ్లింపు పట్ల దృష్టి సారిస్తున్నారు. మిగితా సందర్భాల్లో పోలీసులది, నగరపాలక సంస్థది భిన్న వాదనలే.

వీక్లీమార్కెట్‌లో గజిబిజి

వీక్లిమార్కెట్(అంగడిబజార్)లో ఏ వాహనం ఎటు వైపు నుంచి వస్తుందో? ఎటు వైపు వెళ్తుందో? ఎక్కడ ఆగుతుందో? తెలియని పరిస్థితి. మొత్తం నాలుగు రోడ్ల కూడలి ఉన్నా.. ఓ పక్కా ప్రణాళిక అంటు ఏమీ లేదు. దీంతో ఎవరికి నచ్చినట్లు వారు వాహనాలు నడుపుతున్నారు. కొందరు గంటల తరబడి వాహనాలు నిలుపుతున్నారు. కూరగాయల మార్కెట్ అందుబాటులో ఉన్నా వ్యాపారులు రోడ్లపైనే విక్రయిస్తుంటారు. పండ్ల వ్యాపారులు సైతం రోడ్లు ఆక్రమించి వ్యాపారం చేస్తున్నారు.



ఇలా చేస్తే మేలు

- ☛ నాలుగు రోడ్ల కూడలి వద్ద వాహనాలు పక్కాగా వెళ్లేలా చర్యలు చేపట్టాలి.
- ☛ ఇష్టారాజ్యంగా ఆటోలను పార్కింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలి.
- ☛ రోడ్లపై వ్యాపారం చేసే వారిని తక్షణమే కూరగాయల మార్కెట్‌కు తరలించాలి.

వామ్మో.. ఖలీల్‌వాడి

ఖలీల్‌వాడి ప్రాంతంలో వాహనంపై వెళ్లాలంటేనే వాహనదారులు బెదిరిపోవాల్సి వస్తోంది. ఇక్కడ వందకు పైగా ఆసుపత్రులున్నాయి. ఏ ఒక్క ఆసుపత్రికి పక్కా పార్కింగ్ సదుపాయం లేదు. ఉన్న వారు వినియోగించట్లేదు. ఫలితంగా. .రోడ్లపైనే కార్లు, ద్విచక్ర వాహనాలు నిలుపుతున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చే వారు అంబులెన్సులను గంటల తరబడిగా రోడ్లపైనే ఉంచుతున్నారు. పలువురు ఆసుపత్రి ర్యాంపులను పూర్తిగా రోడ్డు ఆక్రమించి నిర్మించారు. దీంతో ఈ రోడ్డు నిరంతరం రద్దీగా ఉంటోంది.



ఇలా చేస్తే మేలు

- ☛ ఇష్టారాజ్యంగా వాహనాలు నిలిపే వారితో పాటు ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయాలి.
- ☛ ప్రతి ఆసుపత్రికి విధిగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయించేలా చూడాలి.
- ☛ రోడ్లపైన గంటల తరడిగా వాహనాలు నిలిపే వారికి జరిమానాలు విధించాలి.
- ☛ రోడ్డుకు ఇరువైపులా హద్దులు వేసి ఆ హద్దులు దాటి పార్కింగ్ చేసే వారిపై కొరడా ఝులిపించాలి.

ఆటోల అడ్డాగా బస్టాండు

నిజామాబాద్ ఆర్టీసీ ప్రధాన బస్టాండు వద్ద ఆటోల సమస్య ప్రధానంగా ఉంది. ఆటోవాలాలు ఇష్టారాజ్యంగా ఆటోలను నిలుపుతున్నారు. గంటల తరబడిగా అక్కడే తిష్ఠ వేస్తున్నారు. రోడ్డుపైనే ఆటోలను నిలిపి ఉంచటంతో ఆర్టీసీ ప్రాంగణంలోనికి వెళ్లే బస్సులకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతోంది. పలు సందర్భాల్లో బస్సులు రోడ్డుపైనే నిమిషాల తరబడి నిలపాల్సిన పరిస్థితి. దీంతో ఈ రోడ్డు పూర్తిగా ట్రాఫిక్‌లో చిక్కుకుపోతుంది.



ఇలా చేస్తే మేలు

- ☛ తక్షణమే ఇక్కడి నుంచి ఆటో స్టాండ్‌ను ఎత్తివేయాలి.
- ☛ బస్టాండు ప్రాంగణానికి ఇరువైపులా కేవలం పరిమిత ఆటోలను మాత్రమే నిలిపేలా చర్యలు తీసుకోవాలి.
- ☛ బస్టాండులోనికి ఆటోలు వెళ్లకుండా ఆంక్షలు విధించాలి.
- ☛ ఈ ప్రదేశంలో ప్రైవేటు వాహనాలేవి నిలుపకుండా చర్యలు చేపట్టాలి.

స్థలాలు గుర్తించాల్సి ఉంది

సుజాత, నగరపాలక సంస్థ మేయర్

పార్కింగ్ సమస్యపై గతంలో ట్రాఫిక్ పోలీసులతో కలిసి సమీక్షించాం. ప్రధానంగా పార్కింగ్ స్థలాలను గుర్తించాల్సి ఉంది. దీంతో కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయినప్పటికి పేయిడ్ పార్కింగ్‌కు వీలుగా స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించాం. రోడ్డును ఆక్రమణ చేసి వ్యాపారం చేసే వారి పట్ల కూడా కఠిన చర్యలు తీసుకుంటాం.

మా పరిధి మేరకు చర్యలు తీసుకుంటున్నాం

రామాంజనేయులు, ట్రాఫిక్ సీఐ

ట్రాఫిక్ విషయంలో మా పరిధి మేరకు చర్యలు తీసుకుంటున్నాం. రోడ్డుపై ఇష్టారాజ్యంగా వాహనాలు నిలిపిన వారికి జరిమానాలు విధిస్తున్నాం. ఎక్కడ వాహనాలు నిలిపినా స్టాపర్లతో లాక్ చేసి జరిమానాలు వేస్తున్నాం. రద్దీ ఎక్కువగా ఉందని గుర్తిస్తే వెంటనే రికవరీ వాహనాన్ని పంపి చర్యలు తీసుకుంటున్నాం.

హోటల్‌పై టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడి

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: నిజామాబాద్ నగరంలోని వినాయక్‌నగర్ బస్వాగార్డెన్ సమీపంలో గల ఒక హోటల్‌పై టాస్క్‌ఫోర్స్ బృందం ఆదివారం దాడి జరిపింది. ఆహార పదార్థాలు కల్తీ అవుతున్నాయని అందిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా ఒకరోజు ముందుగా తయారు చేసి ఉంచిన చికెన్ మంచూరియాను గుర్తించారు. కిచెన్‌లో ఆహార పదార్థాలన్నింటిని పరిశీలించారు. స్టోర్ రూంలో ఉంచిన మసాలాలను పరిశీలించి వివరాలు సేకరించారు. అనుమానం వచ్చిన



హోటల్‌లోని స్టోర్ గదిలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ఆహార పదార్థాల శాంపిళ్ల సేకరణ

ఆహార పదార్థాలకు సంబంధించి శాంపిళ్లు సేకరించారు. ఈ హోటల్‌లో ఓ వ్యక్తి బిర్యానీ తీసుకెళ్లగా అందులో పురుగులు వచ్చాయని అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో అధికారులు దాడులు చేసినట్లు సమాచారం. అయితే దాడుల్లో పక్కా ఆధారాలతో ఏమి దొరకనందున ఎటువంటి కేసులు నమోదు చేయలేదని టాస్క్‌ఫోర్స్ అధికారులు వెల్లడించారు. శాంపిల్ నివేదిక అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఫ్రీజర్‌లో ఉంచిన పచ్చళ్లను పరిశీలిస్తున్న అధికారులు

టెలికాం జీఎం బదిలీ

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: టెలికాం జీఎం ఎంఏ సిద్ధిఖీని బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆరు సంవత్సరాల క్రితం 2011 ఆగస్టు 11న ఆయన జిల్లాలో బాధ్యతలు చేపట్టారు. శనివారం జీఎంను షిల్లాంగ్‌కు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. శనివారం, ఆదివారం సెలవులు కావడంతో సోమవారం జిల్లాకు వచ్చే కొత్త జీఎం ఎవరనేది తెలిసే అవకాశం ఉంది.



ఎంఏ సిద్ధిఖీ

కామారెడ్డి

16న ఉపాధి కోర్సులకు ఎంపిక పరీక్షలు

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండ గడీ కోట, గ్రామాభివృద్ధి కమిటీ ట్రస్టు ఆధ్వర్యంలో ఉపాధి కోర్సుల శిక్షణకు గాను నిరుద్యోగ యువతీయువకులకు ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్లు ట్రస్టు సీనియర్ మేనేజర్ బాబ్జీ తెలిపారు. ఈ నెల 16న జీఎంఆర్, అపోలో మెడ్ స్కిల్స్ వారితో అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించి, ఉపాధి కోర్సుకు ఎంపిక చేస్తారని తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఎరుకల సంఘం మండలాధ్యక్షుడిగా భాగయ్య

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: రాజంపేట మండల ఎరుకల సంఘం మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా భాగయ్య (రాజంపేట), ఉపాధ్యక్షులు లింగం(గుండారం), ప్రధానకార్యదర్శి నారాయణ(తలమడ్ల), కోశాధికారిగా పోచయ్య(కొండపూర్) ఎన్నికయ్యారు.

ఛత్రపతి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



రామేశ్వర్‌పల్లిలో పూజలు చేస్తున్న భజరంగ్‌దళ్ ప్రతినిధులు

రామేశ్వర్‌పల్లి(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: కామారెడ్డి మండలం రామేశ్వర్‌పల్లిలో ఆదివారం ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భజరంగ్‌దళ్ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. గ్రామ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ పోరాటతత్వాన్ని యువత అలవర్చుకోవాలన్నారు. కామారెడ్డి మండలంలో ఏకైక విగ్రహం రామేశ్వర్‌పల్లిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భజరంగదళ్ ప్రతినిధులు నవీన్, మహేష్, సందీప్, భాను, రవి, నర్సాగౌడ్, నరేష్‌గౌడ్, అశోక్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, రాజారాం, మోహన్‌రెడ్డి, చంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటలు



సోమార్‌పేటలో కప్పతల్లి ఆడుతున్న చిన్నారులు, గ్రామస్థులు

సోమార్‌పేట, (మాచారెడ్డి), న్యూస్‌టుడే: మాచారెడ్డి మండలం సోమార్‌పేటలో వర్షాల కోసం ఆదివారం కప్పతల్లి ఆటలాడారు. గ్రామంలో 20 రోజులుగా వానలు పడక పంటలన్నీ ఎండిపోతున్నాయి. కప్ప.. కప్ప కావిడి.. వాన కొట్టు దేవుడా అంటూ ఇళ్లిళ్లూ తిరిగి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి ముందర నీళ్లు పోసి వానలు కురిపించాలంటూ.. వరుణ దేవుడిని కోరుకున్నారు. ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ దేవయ్య, రమేష్, బాబు, దేవీసింగ్, లష్కర్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ, వీఆర్వో అభ్యర్థులకు నమూనా పరీక్ష

దోమకొండ, న్యూస్‌టుడే: దోమకొండ గడీ కోట, గ్రామాభివృద్ధి కమిటీ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం నిరుద్యోగ విద్యార్థులకు డీఎస్సీ, వీఆర్వో నమూనా పరీక్ష నిర్వహించారు. వంద మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. మార్కుల వివరాలను ఈ నెల 15న వెల్లడిస్తామని ట్రస్టు సీనియర్ మేనేజర్ బాబ్జీ తెలిపారు. ప్రతిభ చాటిన వారికి ట్రస్టు ఆధ్వర్యంలో వీఆర్వో, డీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తామని తెలిపారు.



నమూనా పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

అంతరాయాలే నిత్యం

- జిల్లా కేంద్రంలో వేళాపాలా లేని విద్యుత్తు కోతలు
- కాలనీల్లో రోజూ సాంకేతిక లోపాలు

విద్యుత్తు సరఫరాలో సాంకేతిక సమస్యలు వేధిస్తున్నాయి. నిత్యం తలెత్తే అంతరాయాలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి జిల్లాకేంద్రంలో గృహ, వాణిజ్య వినియోగదారులకు విద్యుత్తు సరఫరా సక్రమంగా జరగడంలేదు. ఏళ్ల తరబడిగా పట్టిపీడిస్తున్న ఈ సమస్య కామారెడ్డి జిల్లాకేంద్రంగా మారిన తర్వాత కూడా పరిస్థితిలో ఏమాత్రం మార్పులేకపోగా మరింత జఠిలమవుతోంది. సాంకేతిక లోపాలు సవరిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో విద్యుత్తుశాఖ వైఫల్యం చెందుతోంది. పట్టణంలో అంతటా ఇదే సమస్య ఉన్నప్పటికీ కొన్ని ప్రధాన కాలనీల్లో అయితే మరి ఎక్కువగా ఉంటుంది. సమస్య పరిష్కరించాలని చాలా రోజుల నుంచి వినియోగదారులు విన్నవించుకుంటున్నప్పటికీ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. కొన్ని కాలనీల్లో రోజూ విద్యుత్తు సరాఫరాలో అంతరాయం లేని రోజే లేదు. తరచూ తలెత్తుతున్న సాంకేతిక లోపాలతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య రంగాల వారు ఆర్థికంగా నష్టాలు చవిచూస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు లోపాలు సవరించుకుంటూ నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కృషి చేయాల్సిన విద్యుత్తు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండడం లేదనే విమర్శలున్నాయి.

ఇది కామారెడ్డి పట్టణంలోని గోదాంరోడ్డుకాలనీ. ఇక్కడ రోజూ విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు సార్వసాధారణం. సక్రమంగా విద్యుత్తు సరఫరా అయిన రోజులు దాదాపు లేవనే చెప్పొచ్చు. సాంకేతిక లోపాలతో సమస్యలు తలెత్తుతున్నట్లు పేర్కొంటున్న అధికారులు శాశ్వత పరిష్కారానికి దారి చూపిందే లేదు. దీంతో వినియోగదాలకు నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. **- న్యూస్‌టుడే, భిక్కనూరు**



పట్టణంపై ప్రధాన దృష్టి అవసరం

విద్యుత్తు సరఫరాలో తరచూ అంతరాయాలు ఎదురవుతున్న కామారెడ్డి పట్టణంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సి ఉంది. గతంలో నియోజకవర్గ కేంద్రంగా ఉండే పట్టణం ఇప్పుడు జిల్లా కేంద్రమైంది. ఇక్కడ 29,453 విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ఇందుకు మూడు విద్యుత్తు ఉపకేంద్రాలు, 343 విద్యుత్తు నియంత్రికల నుంచి విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. అయితే నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు. అందుకు గల కారణాలను విశ్లేషించుకోవడంలో శాఖ వైఫల్యం చెందుతోంది. ముఖ్యంగా గోదాం రోడ్డు, సిరిసిల్లారోడ్, బతుకమ్మకుంట, హౌజింగ్‌బోర్డు కాలనీ, గంజ్, కాకతీయనగర్, సిరిసిల్లారోడ్, అశోక్‌నగర్, భవానీనగర్, ఇంద్రనగర్ కాలనీల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం నిత్యకృత్యం. ఇటీవల రాత్రిపూట విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడితే తిరిగి ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. ఏళ్లతరబడిగా ఈ సమస్య ఉన్నా శాశ్వత పరిష్కారానికి చొరవ చూపడం లేదు.

రెండో శనివారం పనులేవి?

విద్యుత్తు సిబ్బంది రోజూ విద్యుత్తు లైన్లను సరిచూసుకోవాలి. నెలలో రెండో శనివారం సిబ్బంది ఉపకేంద్రం పనులు, లైన్లు, విద్యుత్తు స్తంభాల మధ్య తీగలకు అడ్డుగా వచ్చే చెట్ల కొమ్మలను నరికివేయడం చేయాలి. వీరు క్షేత్రస్థాయిలో కనిపించకపోవడంతో కొంచెం గాలి వీచినా విద్యుత్తు తీగల నుంచి మెరుపులు వచ్చి విద్యుత్తు సరఫరాలో అంతరాయం తలెత్తుతోంది. కొమ్మలు నరకడానికి సిబ్బంది సంవత్సరంలో ప్రీమాన్‌సూన్(రుతుపవనాల రాకకు ముందు) సమయంలో ఒక్కసారే కనిపిస్తుంటారు. తర్వాత మళ్లీ క్షేత్రస్థాయిలో కనిపించరు.

వివరాలు	
విద్యుత్తు కనెక్షన్లు	:29,453
ఉపకేంద్రాలు	:3
విద్యుత్తు నియంత్రికలు	:343

తరచూ అంతరాయం తలెత్తే కాలనీలు: గోదాంరోడ్డు కాలనీ, హౌసింగ్‌బోర్డు కాలనీ, సిరిసిల్లా రోడ్డు, భవానీ రోడ్డు, అశోక్‌నగర్ కాలనీ, గంజ్, బతుకమ్మకుంట

ఈ చిత్రం హౌసింగ్‌బోర్డు కాలనీది. ఇక్కడ కూడా విద్యుత్తు అంతరాయాలు నిత్యకృత్యం. అంతరాయం లేని రోజు లేదంటే అతిశయోక్తి కాదు. సిబ్బందికి ఫోన్ చేస్తే సరైన సమాధానం రాదు. ఫోన్ లేపరు. ఇక్కడ కూడా సాంకేతిక సమస్యలతో నాణ్యమైన విద్యుత్తు సరఫరా జరుగడం లేదు.



స్థానికంగా ఉండరు.. ఫోన్ చేస్తే స్పందించరు

అత్యవసర విభాగాల్లో విధులు నిర్వర్తించే వారు 24 గంటల పాటు అందుబాటులో ఉండాలి. కానీ, విద్యుత్తు సిబ్బంది, అధికారులు అందుకు మినాహాయింపుగా భావిస్తారు. చాలా చోట్ల విద్యుత్తు అధికారులు అందుబాటులో ఉండడం లేదు. పనిచేసే చోటే ఉండాలనే నిబంధన మరిచిపోయారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడినపుడు వీరు అందుబాటులో ఉండరు. వినియోగదారులు ఫోన్ చేస్తే కనీస స్పందన ఉండదు. కొందరు అధికారుల ఫోన్లు పనిచేయవు. ఒకవేళ ఫోన్ ఎత్తినా నిర్లక్ష్యంగా మాట్లాడుతారు. 'మాకు పని లేక కరెంటు తీస్తామా.. ఖాళీగా ఎవరూ కూర్చోలేదు.. వచ్చేదాక ఓపిక పట్టాలి'.. అంటూ కఠినంగా మాట్లాడుతారు.

అంతరాయాలతో ఇబ్బందులు



విద్యుత్తు సరఫరాలో నిత్యం అంతరాయాలు ఉంటున్నాయి. ఏళ్ల తరబడిగా సమస్య ఉన్నా శాశ్వత పరిష్కారం చూపడం లేదు. కరెంటు పోతే తిరిగి ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియదు. తరచూ ఎదురవుతున్న సాంకేతిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలి. మెరుగైన విద్యుత్తు సరఫరా చేయాలి. **- మధు, వినియోగదారుడు**

శాశ్వత పరిష్కారానికి చర్యలు

కామారెడ్డి పట్టణంలో విద్యుత్తును సక్రమంగా సరఫరా చేస్తున్నాం. కొన్ని సాంకేతిక లోపాలు తలెత్తినప్పుడు ఎల్‌సీ (లైన్ క్లియర్) తీసుకున్నప్పుడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం తలెత్తుతోంది. ఎప్పుడైనా సమస్య ఉత్పన్నమైతే 10 నిమిషాల్లోపు తిరిగి సరఫరా చేస్తున్నాం. సమస్య ఉన్న ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. **- ప్రదీప్, ఏఈ, కామారెడ్డి**

'కేసీఆర్‌వి నియంతృత్వ పోకడలు'

భిక్కనూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్‌వి నియంతృత్వ పోకడలని డీసీసీబీ మాజీ ఛైర్మన్, కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల రాజిరెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. శాంతియుతంగా అమరుల స్ఫూర్తి యాత్రలో పాల్గొనడానికి వచ్చిన కోదండరాంతో పాటు ఐకాస ప్రతినిధులపై తెరాస నాయకులు భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటన్నారు. కోదండరాం ప్రజలకు వాస్తవాలు వివరిస్తే తెరాస నాయకులు, ప్రభుత్వ పరువు పోతుందనే భయంలో సీఎం తన కార్యకర్తలను ఉసిగొల్పారని ఆరోపించారు. గతంలో ఏ ప్రభుత్వం వ్యవహరించని విధంగా ప్రస్తుత తెరాస ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఇంద్రకరణ్‌రెడ్డి, లింబాద్రి, నాగభూషణంగౌడ్, మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, లింగారెడ్డి, సుదర్శన్, దయాకర్‌రెడ్డి, సిద్ధిరాములు పాల్గొన్నారు.



భిక్కనూరులో మాట్లాడుతున్న ఎడ్లరాజిరెడ్డి

ఇదీ రోడ్డు దుస్థితి.. నడవలేని పరిస్థితి

దర్పణం



జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ రోడ్డులో నడిరోడ్డుపై గుంత పడి మురుగు నీరు, వర్షపు నీరు నిలుస్తోంది. నిత్యం ఈ మార్గంలో వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగిస్తాయి. ముఖ్యమైన అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం ఈ మార్గంలోనే వెళ్తారు. రహదారిపై నీరు నిలిచి ఉండటంతో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం**

కామారెడ్డి

పెళ్లికి హాజరైన ప్రభుత్వ విప్

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: రాజంపేట ఉపసర్పంచి నాగరాజు సోదరుడు శ్రీనివాస్ వివాహ వేడుకకు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వెంట ఏఎంసీ ఛైర్మన్ అమృతారెడ్డి, నర్సింహారెడ్డి, ఆంజనేయులు, రవి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులోకి వ్యర్థం.. మేల్కొనకుంటే అనర్థం

క్లిక్... క్లిక్



గ్రామాలకు చెరువులే ఆధారం. అలాంటి చెరువులను కలుషితం చేస్తున్నారు. కామారెడ్డి మండలం లింగాపూర్ చెరులోకి ఊరి నుంచి వచ్చిన మురుగు, వర్థ్యాలను వదులుతున్నారు. దీంతో చెరువు కలుషితమవుతోంది. పాలకవర్గం, అధికారులు స్పందించి మురుగును అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కామారెడ్డి గ్రామీణం

గోకులాష్టమికి ఏర్పాట్లు పూర్తి



ముస్తాబయిన మురళీ కృష్ణమందిరం

జంగంపల్లి(భిక్కనూరు), న్యూస్‌టుడే: భిక్కనూరు మండలం జంగంపల్లి మురళీకృష్ణమందిరం గోకులాష్టమి వేడుకలకు ముస్తాబైంది. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ధ్వజారోహణం, గీతాపారాయణం, విష్ణుసహస్రపారాయణం ఉంటాయి. ఉదయం 8.30కు క్షీరాభిషేకం, 11 గంటలకు లక్షపుష్పార్చన, మధ్యాహ్నం 2 గంటలకు జంగంపల్లి రాజరాజేశ్వరాలయంలో ఉట్టికొట్టే కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం 6 గంటలకు కృష్ణమందిరం వద్ద ఉట్టి కొడతారు. కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో రావాలని బ్రహ్మజ్ఞానాశ్రమ ప్రతినిధులు హన్మాగౌడ్, జనార్దన్‌రెడ్డి కోరారు.



మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్

భిక్కనూరులో హరితహారం

భిక్కనూరు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని విండో ఆవరణలో ఆదివారం హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్, సర్పంచి నర్సింహారెడ్డి మొక్కలు నాటారు. ప్రతి పౌరుడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు నర్సింలు, మహేందర్‌రెడ్డి, బాపురెడ్డి, నాగభూషణంగౌడ్, రమేశ్, సుదర్శన్, గంగారం పాల్గొన్నారు.

108లో ప్రసవించిన మహిళ

బండరామేశ్వర్‌పల్లి, (మాచారెడ్డి), న్యూస్‌టుడే: మాచారెడ్డి మండలం బండరామేశ్వర్‌పల్లికి చెందిన లత అనే మహిళ 108 అంబులెన్సులో ఆదివారం ప్రసవించింది. లత పురిటి నొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. ఆమెను ప్రసవం కోసం కామారెడ్డి ప్రాంతీయాస్పత్రికి తరలిస్తుండగా.. భవానీపేట శివారుకు చేరుకోగానే నొప్పులు ఎక్కువై మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారని, వారిని కామారెడ్డి ఆస్పత్రుల్లో చేర్పించినట్లు 108 అంబులెన్సు ఈఎంటీ అంజయ్య, పైలట్ యాదగిరి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం

రాజంపేట(భిక్కనూరు), న్యూస్‌టుడే: రాజంపేట ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముత్యపు సిద్ధిరాములు, ఉపాధ్యక్షుడిగా మ్యాడం కృష్ణమూర్తి, ప్రధానకార్యదర్శిగా బచ్చు శ్రీనివాస్, కోశాధికారిగా బంధం పద్మారావు, కార్యనిర్వహణ సభ్యులుగా చంద్రమౌళి, వీరేశం, మ్యాడం మల్లేషం, సలహాదారులుగా సురేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం రెండేళ్లపాటు కొనసాగుతుంది.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



స్లాబ్‌నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

యాడారం(దోమకొండ), న్యూస్‌టుడే: బీబీపేట మండలం యాడారంలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణపు పనులను స్థానిక సర్పంచి మండల వెంకటేశం ప్రారంభించారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చొరవతో ఉపాధి నిధులు రూ. 5 లక్షలతో గ్రామ పంచాయతీ నుంచి హనుమాన్ ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాజయ్య, తెరాస నాయకులు స్వామి, బాపురెడ్డి, రాంచంద్రం, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: మండలకేంద్రంలోని సహకార విండో అదనపుగది స్లాబ్ నిర్మాణ పనులను జడ్పీటీసీ సభ్యుడు నంద రమేశ్, సర్పంచి నర్సింహారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అదనపు గది నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులను మంజూరు చేశారన్నారు. గుత్తేదారులు పనులను నాణ్యంగా చేపట్టాని సూచించారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు మద్దూరి నర్సింలు, మహేందర్‌రెడ్డి, బాపురెడ్డి, మోహన్ రెడ్డి, లింబాద్రి, నాగభూషణంగౌడ్, సుదర్శన్, రమేశ్, సీఈవో గంగారం పాల్గొన్నారు.

రెడ్డిల సమస్యల పరిష్కారానికి కృషి

ఉగ్రవాయి(కామారెడ్డి గ్రామీణం),న్యూస్‌టుడే: రెడ్డిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు భీంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కామారెడ్డి మండలం ఉగ్రవాయిలో రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రభుత్వం రెడ్డిల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు విద్యాపరంగా, ఉద్యోగాల పరంగా నష్టపోతున్నారని తెలిపారు. అనంతరం సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్‌రెడ్డి, సహాయకార్యదర్శి జనార్దన్‌రెడ్డి, ప్రతినిధులు వెంకటరెడ్డి, మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాపురెడ్డి, భూంరెడ్డి, అంజిరెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.



ఉగ్రవాయిలో సభ్యత్వనమోదు చేపడుతున్న భీంరెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి

ఆధ్యాత్మిక సమాచారం

కామారెడ్డి సాంస్కృతికం, న్యూస్‌టుడే: కామారెడ్డి విద్యానగర్ శివాలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా బిల్వార్చన పూజలు ఉంటాయని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కామారెడ్డి సాంస్కృతికం: కామారెడ్డి పట్టణం సిరిసిల్లారోడ్డు సమీపంలో ఉన్న మైసమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కుంగిన గుంతలు.. వాహనదారులకు తిప్పలు

నివేదన



దోమకొండలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా పైపులైన్ల కోసం తవ్విన గుంతలు పూడ్చివేసినా ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడ కుంగిపోయాయి. దోమకొండ - బీబీపేట ప్రధాన రహదారిపై అడ్డంగా పైపులు వేయడంతో నిత్యం సమస్యలు వస్తున్నాయి. దోమకొండ బస్టాండు, ముత్యంపేట రోడ్డు, బీబీపేట రోడ్డు మూలమలుపుల వద్ద మిషన్ భగీరథ పైపులైన్ల వేసిన మార్గంలో రాకపోకలు ఇబ్బందిగా మారాయి. ద్విచక్ర వాహనదారులు, బస్సులు వెళ్లడం ఇబ్బందిగా మారింది. కార్లు, జీపులు దిగబడిపోతున్నాయి. ట్రాక్టర్ల సాయంతో వాటిని బయటకు లాగాల్సి వస్తోంది. దోమకొండలో వేస్తున్న నాలుగు వరుసల రోడ్డు ప్రాంతంలో ప్రమాదకర గుంతలు ఉన్నచోట హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయలేదు. అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, దోమకొండ

మోకాళ్లపై నిల్చొని నిరసన

దోమకొండ, న్యూస్‌టుడే: డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ.. డిగ్రీ కళాశాల సాధన సమితి ఆధ్వర్యంలో రిలే దీక్ష శిబిరంలో ఆదివారం ప్రతినిధులు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. రిలే దీక్షలో సాధన సమితి ప్రతినిధులు బుర్రి రవికుమార్, మన్నె శ్యాంరెడ్డి, సందెల రాజు, సాయిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు నర్సింలు కూర్చున్నారు. వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల వారు మద్దతు తెలిపారు.



రిలే దీక్షలో మోకాళ్లపై నిల్చుని నిరసన తెలుపుతున్న ప్రతినిధులు

జాతీయ రహదారికి పచ్చందం

ఇటీవల కురుస్తున్న చిరుజల్లులకు ఎక్కడ చూసినా పచ్చదనం కనిపిస్తోంది. జిల్లాకేంద్రం శివారులో జాతీయరహదారిపై ఇరువైపుల పచ్చదనం ఆవరించిన చిత్రాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

– న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం



లక్ష్మీనరసింహుడి ఆలయంలో కిక్కిరిసిన భక్తులు

చుక్కాపూర్, లక్ష్మీరావులపల్లి(మాచారెడ్డి), న్యూస్‌టుడే: మాచారెడ్డి మండలం చుక్కాపూర్ అటవీ ప్రాంతంలోని లక్ష్మీనరసింహుడి ఆలయంలో భక్తులు ఆదివారం కిక్కిరిశారు. సెలవు రోజుతో పాటు శ్రావణ మాసం ఉత్తరార్ధంలోకి చేరుకోవడంతో భక్తుల తాకిడి పెరిగింది. ఆలయ ఆవరణలో కల్యాణాలు జరిగాయి. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. తమ గండాలు బాపాలంటూ లక్ష్మీనరసింహుడికి గండ దీపాలు తీశారు. లక్ష్మీసమేతుడైన నరసింహుడికి పట్టెనామాలు, కోరమీసాలు, ముక్కు, కండ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో ఆదిశేషుడు, ఆంజనేయ స్వామి ఆలయాల్లో సైతం భక్తులు పూజలు నిర్వహించారు.


లక్ష్మీనరసింహుడి ఆలయంలో బారులు తీరిన భక్తులు

సిద్ధిరామేశ్వరాలయంలో భక్తుల రద్దీ

భిక్కనూరు, న్యూస్‌టుడే: ప్రసిద్ధ సిద్ధిరామేశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకుంది. సెలవు రోజు కావడంతో వివిధప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఆలయంలో విశేషార్చనలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో భక్తులు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు ఆలయాధికారులు అన్నదానం చేశారు. శ్రావణ సోమవారం గురించి ఏర్పాట్లు చేస్తున్నారు.


సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేస్తున్న భక్తులు

మానిక్‌భవన్‌లో ఆత్మీయ సమ్మేళనం

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: స్వార్థం లేని వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని మానిక్‌భవన్ పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం నగరంలోని మానిక్‌భవన్ పాఠశాల 1991-92 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యంలో చేసిన చిలిపి పనులను గుర్తుచేసుకున్నారు. తమ పాఠశాల అభివృద్ధికి వారు రూ.30 వేల విరాళం ఇచ్చారు. ఈ బ్యాచ్‌లో మొత్తం 150 విద్యార్థులుండగా ఆత్మయ సమ్మేళనానికి అందరూ హాజరయ్యారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సత్యనారాయణ, రాధాకృష్ణ, దత్తాద్రి, సురేందర్, శ్రీరాములు, నాగేశ్వర్‌రావులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం చాలా ఆనందంగా ఉందన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదని, గురువును ఎంత ఆదరిస్తున్నారో అదేవిధంగా తమ వృద్ధ తల్లిదండ్రులను మరువవద్దన్నారు.


గురువులతో పూర్వ విద్యార్థులు

2,670 మందికి వైద్య పరీక్షలు

- ఎంపీ దత్తత గ్రామంలో మెగా వైద్య శిబిరం

కందకుర్తి(రెంజల్), న్యూస్‌టుడే: పేదల ఆరోగ్య సంక్షేమాన్ని కోరి ఎంపీ కవిత తన దత్తత గ్రామం కందకుర్తిలో మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేయించారని తెరాస జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కందకుర్తి గ్రామంలో జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. తెరాస జిల్లా నాయకులు గిర్ధావర్ గంగారెడ్డి, రవికిరణ్‌తో కలిసి ఆయన సందర్శించి వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎంపీ కవిత రాజధాని నుంచి వైద్యులను రప్పించి ఉచితంగా వైద్యసేవలతోపాటు మందులు పంపిణీ చేయించారన్నారు. కార్యక్రమంలో సర్పంచి కలీంబేగ్, ఉపసర్పంచి యాదవరావు, మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు ధనుంజయ, నాయకులు కరీం, మోసిన్‌బేగ్, గౌస్‌పాషా, గోపాల్‌రెడ్డి, దత్తుపటేల్ తదితరులు ఉన్నారు. కాగా వైద్య శిబిరంలో 2,670 మంది రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. రాజధానికి చెందిన అపోలో, కేర్, సన్‌షైన్ వైద్యులు వైద్య పరీక్షలు జరుపగా గ్రేస్, క్యూర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలు సహకరించాయి. కార్యక్రమంలో జాగృతి తెలంగాణ రాష్ట్ర వైద్యవిభాగం అధ్యక్షురాలు ప్రీతిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు కవితారెడ్డి, జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతిరావు, మండల అధ్యక్షుడు అకిల్‌బేగ్, ఎకార్‌పాషా తదితరులు ఉన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


బీపీ పరీక్షించుకుంటున్న తెరాస జిల్లా అధ్యక్షుడు గంగారెడ్డి

ట్రామాపై నీలి నీడలు

(మొదటిపేజీ తరువాయి) సంఖ్య ఎక్కువే. నెలకు 30-50 రోడ్డు ప్రమాద కేసులు వస్తుంటాయి. తీవ్రంగా గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించాలి. ఇక్కడ మాత్రం వసతులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ట్రామాకేర్ ఏర్పాటైనా సేవలందించడంలో తీవ్ర జాప్యం నెలకొంటోంది.

సేవలు మెరుగుపరిస్తే...

జిల్లాలో 44వ జాతీయ రహదారితో పాటు అంతరాష్ట్ర రహదారులున్నాయి. దాదాపు జాతీయ, అంతరాష్ట్రరహదారులు జిల్లాలో 80 కిమీ మేర విస్తరించి ఉన్నాయి. ఈ మార్గాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆస్పత్రులకు తీసుకెళ్తే ప్రాంతీయ ఆస్పత్రులకు తరలిస్తున్నారు. ఇక్కడ సరైన వైద్య సేవలందడం లేదు. రాజధానికి సిఫారసు చేస్తున్నారు. ప్రాథమికంగా చికిత్స అనంతరం రాజధానికి తరలించిన కేసులే ఎక్కువగా ఉంటున్నాయి. కామారెడ్డి జాతీయ రహదారితో పాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ ప్రాంతాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. క్షతగాత్రులను ఇక్కడకు తీసుకువచ్చినా మెరుగైన సేవలందడం లేదు. ట్రామా సేవలను మెరుగుపరిస్తే క్షతగాత్రులకు ఇక్కడ మెరుగైన వైద్యం అందనుంది.


ట్రామాకేర్ కేంద్రం

ప్రమాద బాధితుల పరిస్థితి

ప్రమాదాల్లో గాయపడిన వారిలో చాలామందికి తీవ్ర రక్తస్రావం, అంతర్గత స్రావం, గాయాలు, మానసిక ఆందోళన చెందడం వంటి ఘటనలు వెలుగు చూస్తాయి. ప్రమాదం జరిగిన గంటలోపే ఆస్పత్రికి తరలించి అంతర్గత రక్తస్రావం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలి. ఆక్సిజన్, రక్తం ఎక్కించడం తదితర ప్రాథమిక వైద్య సేవలందిస్తే 20శాతం వరకు ప్రాణాపాయం నుంచి గట్టెక్కే వీలుంటుంది.

వైద్య, సిబ్బంది జాడేది..?

జాతీయ రహదారులకు సమీపంలో ప్రభుత్వాసుపత్రుల్లో ఏర్పాటు చేసిన ట్రామాకేర్ కేంద్రాల్లో ప్రత్యేక వైద్య సిబ్బందిని నియమిస్తామని గతంలో వైద్యశాఖ ప్రకటించింది. ఈ కేంద్రంలో ముగ్గురు ఆర్థోపెడిక్, ముగ్గురు మత్తు మందు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఇద్దరు సర్జన్లు, ఇద్దరు వైద్యాధికారులను నియమించాలని నిర్ణయించారు. కాని వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు.

నాలుగేళ్లలో ప్రమాదాల తీరిది

2012	198
2013	221
2014	229
2015	207
2016	234
2017	155 (13.8.2017) వరకు

పరికరాలు వృథా..

ట్రామాకేర్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన పరికరాలు వృథా అయ్యాయి. కామారెడ్డిలో కేంద్రం ప్రారంభానికి నోచుకున్నా పూర్తిస్థాయిలో సేవలందడం లేదు. ఆక్సిజన్, రక్తస్రావాన్ని నియంత్రించడం గుండె పనితీరును మెరుగుపరచడం తదితర ప్రక్రియకు వాడే పరికరాలు వినియోగంలో లేవు.

తగిన చర్యలు తీసుకొంటాం

...అజయ్‌కుమార్, జిల్లా ఆస్పత్రుల పర్యవేక్షణాధికారి



ట్రామాకేర్ కేంద్రం సేవలను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. ఇటీవల వైద్యశాఖ మంత్రి ప్రారంభించిన ఈ కేంద్రానికి పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది నియామకాలు జరగలేదు. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదిస్తాం. రోడ్డు ప్రమాద బాధితులకు సేవలందించేందుకు ట్రామాకేర్ సేవలను చక్కదిద్దుతాం.

పేరు మారినా... తీరు మారలే...!

(మొదటిపేజీ తరువాయి) అనేది అంతా కాగితాల్లోనే. ఒక పూట సంపూర్ణభోజనం అందించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేస్తున్న ఆరోగ్యలక్ష్మి పథకం తీరిది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచినా వారి తీరు మాత్రం మారడం లేదు. నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా పాలనాధికారి పని చేసే చోట నివాసం ఉండాలని ఆదేశాలు జారీ చేసినా కార్యకర్తలు పట్టణాల్లో నివాసం ఉంటూ కేంద్రాలకు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సక్రమంగా అమలుకాని పథకం..

పేరు మారిందే కాని తీరు అదే అన్నట్లుగా ఈ పథకం అమలవుతోంది. అధికారులు, పర్యవేక్షణ కమిటీ అంతా చోద్యం చూడడంతో ఆరోగ్యలక్ష్మి పథకం సక్రమంగా అమలు కావడం లేదు. గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత సమస్య నివారణ, శిశు మరణాలను తగ్గించే ఉద్దేశంతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిర అమృత హస్తం పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో రూ.15 వ్యయంతో తలసరి ఒక పూట భోజనం వడ్డించే కార్యక్రమాన్ని అమలు చేసింది. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిర అమృత హస్తం పథకాన్ని ఆరోగ్య లక్ష్మిగా మార్చింది. తలసరి రూ.21 వ్యయంతో గర్భిణులు, బాలింతలకు సంపూర్ణ భోజనం వడ్డించే కార్యక్రమం కొనసాగుతోంది. జిల్లాలో ఐదు ఐసీడీఎస్ ప్రాజెక్టులున్నాయి. వీటి పరిధిలో 1038 అంగన్‌వాడీ కేంద్రాలు, 155 మినీ కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాల పరిధిలో సుమారు 8095 మంది గర్భిణులు, మరో 1193 మంది బాలింతలు, ఏడాది నుంచి మూడేళ్ల లోపు చిన్నారులు 24,513 మంది, మూడు నుంచి ఆరేళ్లలోపు 21,523 మంది చిన్నారులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల సమగ్ర సమాచారం

ప్రాజెక్టులు:	5
కేంద్రాలు:	1193
ప్రధాన కేంద్రాలు:	1038
మినీ కేంద్రాలు:	155
గర్భిణులు:	8095
బాలింతలు:	6832
0–3 ఏళ్లలోపు చిన్నారులు:	24,513
3–6 ఏళ్లలోను చిన్నారులు:	21,523

నాణ్యత ప్రశ్నార్థకం

ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు 200 మిల్లీలీటర్ల పాలు, 150 గ్రాముల అన్నం, రోజుకో గుడ్డ వడ్డించాలనే ఆహార పట్టికను రూపొందించారు. తలసరి రూ.21 కేటాయిస్తుండగా ఇందులో 2000 మిల్లిలీటర్ల పాలకు రూ.9.85, గుడ్డుకు రూ.4.20, కంది పప్పుకు రూ.2.55, 150 గ్రాముల బియ్యానికి 65పైసలు, ఆకు కూరలకు రూ.1.50, పోపు దినుసులకు 60పైసలు, నూనెకు రూ.1.20, వంట సరకులకు 30పైసలు కేటాయిస్తున్నారు. అయితే గర్భిణులు, బాలింతలకు నీళ్ల పాలు, చిన్న పరిమాణంలో ఉన్న గుడ్లు ఇస్తున్నారు. ఆహార పట్టిక ప్రకారం రోజూ భోజనం వడ్డింపు అమలుకు నోచుకోవడం లేదు.

ఉత్సవ విగ్రహాలుగా పర్యవేక్షణ కమిటీలు

ఆరోగ్యలక్ష్మి పథకం పకడ్బందీగా అమలు చేయడానికి ప్రభుత్వం కమిటీలను నియమించింది. సర్పంచి అధ్యక్షుడిగా, అంగన్‌వాడీ కార్యకర్త కన్వీనర్‌గా ఒక గర్భిణి, ఒక బాలింత, సామాన్యశాస్త్రం ఉపాద్యాయుడు లేదా విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి, మూడేళ్లలోపు పిల్లల తల్లులు ఇద్దరు కిశోరబాలికల తల్లులు, ఇద్దరు స్వశక్తి మహిళలు, ఆశా కార్యకర్తతో కమిటీని రూపొందించారు. ఈ కమిటీ ప్రతి నెలా సమావేశమై ఆరోగ్యలక్ష్మి పథకంపై సమీక్షించాల్సి ఉంటుంది. గర్భిణులు, బాలింతలు ఆహారం సరిగ్గా అందుతుందా ?లో పాలు ఏమైనా ఉన్నాయా అనేది తెలుసుకోవాల్సి ఉంటుంది. సరకుల నాణ్యత పరిశీలించాల్సిన బాధ్యత కూడా కమిటీదే కానీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించడం లేదని మండల సభల్లో ప్రస్తావించే సర్పంచులు ఆరోగ్యలక్ష్మిపథకం పర్యవేక్షించే కమిటీకి అధ్యక్షులమనే సంగతిని విస్మరిస్తున్నారు. ఏ రోజూ అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లిన దాఖలాలుండడం లేదు. నెలకోసారి జరగాల్సిన సమావేశాల ఊసే లేదు. దస్త్రాల్లో మాత్రం జరిగినట్లు రాస్తున్నారు. దీంతో పేరుకే పర్యవేక్షణ కమిటీలున్నాయి. ఐసీడీఎస్ అధికారులు పర్యవేక్షణ లేక కమిటీల ఆజమాయిషి కానరాక ఆరోగ్య లక్ష్మి పథకం అమలు అస్తవ్యస్తంగా మారింది.


అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు

సంపూర్ణ భోజనం అందించేలా ఏర్పాట్లు

గతంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు బియ్యం గుడ్లు, ఇళ్లకే పంపిణీ చేసే వారు. కుటుంబ సభ్యులను కాదని మహిళలు రోజుకో గుడ్డు తినలేరని గుర్తించిన ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ప్రవేశపెట్టి అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఒక పూట సంపూర్ణ భోజనం పెట్టాలని నిర్ణయించింది. తెరాస అధికారంలోకి వచ్చిన తరువాత తలసరి వ్యయం పెంచి పథకం పేరు మార్చింది. కేంద్రాల్లోనే భోజనం చేయాలని నిర్దేశించింది. ఇది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. నిబంధనల ప్రకారం గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పరిసరాలను శుభ్రంగా ఉంచి భోజనం వడ్డించాలి. ఇంటికి తీసుకెళ్లేందుకు అనుమతించకూడదు. ఒక వేళ ఇల్లు దాటని పరిస్థితి (బెడ్‌రెస్ట్) ఉంటే గనుక ఆధారాలు సమర్పిస్తే బంధువులు భోజనం తీసుకెళ్లేందుకు అవకాశం ఉంది.

క్షేత్రస్థాయిలో నిబంధనలను తుంగలో తొక్కుతూ

కేంద్రాల్లోనే గర్భిణులు, బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజనం వడ్డించాలన్న నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. కేంద్రాల్లో తినేవారు అరకొరగానే ఉంటున్నారు. కేంద్రాల్లో అన్నం తినకుండా పాలు, గుడ్లు మాత్రం ఇళ్లకు తీసుకెళ్తున్నారు. కేంద్రాల్లో వడ్డిస్తున్న బియ్యం తమకు జీర్ణం కాదంటూ కొందరు గర్భిణులు, బాలింతలు కేంద్రాలకు రావడం లేదు. తమ బంధువులను కేంద్రాలకు పంపి పాలు, గుడ్లు ఇళ్లకు తెప్పించుకుంటున్నారు. బియ్యం, ఇతర సరకులు తమకే దక్కుతాయని భావించి అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కేంద్రాలకు రాని వారి ఇళ్లకే పాలు గుడ్లు పంపిస్తున్నారు.

పథకానికి రోజుకు రూ.లక్షా అరవైవేల వ్యయం

జిల్లాలో ఆరోగ్య లక్ష్మి పథకం సక్రమంగా అమలు చేయక సత్ఫలితాలు రావడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేలకు పైగా గర్భిణులున్నారు. వీరికి ఆరోగ్యలక్ష్మి కింద రోజుకు తలసరి రూ.21 వ్యయం చేస్తున్నారు. అంటే రోజుకు రూ. లక్ష అరవై వేలకు పైగా వ్యయం అవుతోంది. మరోవైపు మూడేళ్లలోపు చిన్నారులకు బాలామృతం సంచులను ఇస్తున్నారు. వీటి కోసం కూడా పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారే తప్ప సద్వినియోగం అవుతున్నాయా... లేదా.. అనే విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఆరోగ్యలక్ష్మి అమలు గాడి తప్పడంతో గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత సమస్యను పలువురు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన మహిళల్లో రక్తహీనతతో ఉన్నట్లు వైద్యశాఖ వర్గాలు వెల్లడించాయి.


అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యతలేని కోడిగుడ్లు

ప్రోత్సాహకాలు.. ఉపకార వేతనాలు..పర్యటనలు

పాఠశాల స్థాయిలోనే ఎన్నో పోటీ పరీక్షలకు అవకాశం

న్యూస్‌టుడే, ఎడపల్లి

పోటీ పరీక్షలు అనగానే.. కళాశాలలో ప్రవేశాల కోసం, ఉద్యోగాల కోసమే అనుకుంటాం. పాఠశాల స్థాయి విద్యార్థులకు తరగతి పరీక్షలు తప్ప ఇంకేం ఉండవు భావిస్తాం. కానీ ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు ఎన్నో ప్రతిభాన్వేషణ పరీక్షలు ప్రతి ఏటా ఉన్నాయి. ఉత్తీర్ణులైతే ప్రోత్సాహకాలు, ఏళ్ల తరబడి ఉపకార వేతనాలు, విదేశీ పర్యటనలు ఇలా అనేకం వరిస్తాయి. ఇవి పిల్లల్లో ఎంతో ధైర్యం, స్ఫూర్తి నింపుతాయి. అలాంటి పరీక్షల్లో కేవలం నగరాల్లోని విద్యార్థులే పాల్గొంటున్నారు. గ్రామీణ విద్యార్థులకు తెలియకపోవడంతో ప్రతిభ ఉన్నా ఉపయోగించుకో లేకపోతున్నారు. ఉపాధ్యాయులు సైతం వారికి అవగాహన కల్పిస్తే పేద విద్యార్థులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. అలాంటి కొన్ని రాష్ట్ర, జాతీయస్థాయి పోటీ పరీక్షల గురించి మీ కోసం.

● **పరీక్ష పేరు:** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్
అర్హత: ప్రభుత్వ పాఠశాలలో 55 శాతం మార్కులతో ఎనిమిదో తరగతి పూర్తి చేసి ఉండాలి
బహుమతి: ఏడాదికి రూ.6 వేల చొప్పున ఐదేళ్లపాటు ఉపకార వేతనం
సమయం: ప్రతి ఏడాది నవంబరులో

● **పరీక్ష పేరు:** ద హిందు యంగ్ వరల్డ్ క్విజ్
అర్హత: నాలుగు నుంచి ఆరో తరగతి విద్యార్థులు
బహుమతులు: సైకిళ్లు, ధ్రువీకరణ పత్రాలు
సమయం: ఫిబ్రవరి

● **పరీక్ష పేరు:** ద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్విజ్
అర్హత: ఎనిమిది నుంచి పదో తరగతి విద్యార్థులు
బహుమతి: రూ.లక్ష నగదు
సమయం: జులై

● **పరీక్ష పేరు:** జనవిజ్ఞాన వేదిక చకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్
అర్హత: ఎనిమిది నుంచి పదో తరగతి విద్యార్థులు
బహుమతులు: రూ.20 వేల విలువగల సైన్స్ పరికరాలు, పుస్తకాలు.
సమయం: నవంబరు

● **పరీక్ష పేరు:** థామస్ కుక్ క్విజ్
అర్హత: 7, 8, 9 తరగతుల వారు
బహుమతి: విదేశీ పర్యటన
సమయం: డిసెంబరు

● **పరీక్ష పేరు:** వరల్డ్ వైడ్ ఫండ్(డబ్ల్యూడబ్ల్యూఎఫ్)
అర్హత: 6 నుంచి పదో తరగతుల వారికి
బహుమతి: దేశంలో ఉచిత పర్యటన
సమయం: డిసెంబరు

● **పరీక్ష పేరు:** ప్రజా సైన్స్ వేదిక
అర్హత: 6 నుంచి 9వ తరగతి
బహుమతి: సైన్స్ పరికరాలు, పుస్తకాలు
సమయం: ఫిబ్రవరి

● **పరీక్ష పేరు:** నేషనల్ సైన్స్ ఒలంపియాడ్
అర్హత: 8 నుంచి 10వ తరగతి వారు
బహుమతి: విదేశీ పర్యటన
సమయం: అక్టోబరు

● **పరీక్ష పేరు:** ఎన్‌టీఎస్‌ఈ
అర్హత: 10వ తరగతి
బహుమతి: ఏడాదికి రూ.6 వేల చొప్పున ఐదేళ్లు ఉపకార వేతనం
సమయం: నవంబరు

● **పరీక్ష పేరు:** డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్విరానమెంటల్ సైన్స్
అర్హత: 8 నుంచి 10వ తరగతి
బహుమతి: రూ.50 వేలు
సమయం: జనవరి

● **పరీక్ష:** టెరీ సంస్థ నిర్వహించే గ్రీన్ ఒలంపియాడ్
అర్హత: జూనియర్స్ విభాగంలో 4 నుంచి 6వ తరగతి, సీనియర్స్ విభాగంలో 7 నుంచి 10వ తరగతి విద్యార్థులు
బహుమతి: నాలుగేళ్లపాటు రూ.8 వేల ఉపకార వేతనం
సమయం: నవంబరు

ఉపకార వేతనం ఉపయోగపడింది

నేను ఎనిమిదో తరగతిలో ఉపాధ్యాయుని సలహాతో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్ష రాశాను. అర్హత సాధించడంతో ఐదేళ్లపాటు రూ.5 వేల చొప్పున ఉపకార వేతనం అందింది. పేద కుటుంబంలో ఉన్న తనకు ఈ డబ్బులు చదువులకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఈ పరీక్ష సన్నద్ధత కోసం రోజూ గ్రామంలోని గ్రంథాలయానికి వెళ్లి దినపత్రికలు, ఇతర పుస్తకాలు చదివాను. - **నీలం సాయిప్రసాద్, ఎడపల్లి**



దినపత్రికలు చదవాలి

ఎనిమిదో తరగతి చదువుతుండగా ఉపాధ్యాయురాలి సలహా మేరకు ద హిందు యంగ్ వరల్డ్ క్విజ్ పరీక్ష రాశాను. అందులో అర్హత సాధించడంతో హైదరాబాద్‌లో సంస్థ నిర్వాహకులు సైకిల్‌తోపాటు ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. ఆ విజయం నాలో ఎంతో స్ఫూర్తి, ధైర్యాన్ని నింపింది. పాఠశాల స్థాయి నుంచి దినపత్రికలు చదవడం అలవాటు చేసుకుంటే ఇటు వంటి పరీక్షల్లో రాణించవచ్చు.
- రాంచందర్, జానకంపేట



ఒక్క అడుగు

◆ విద్యార్థులకు కంప్యూటర్ విద్య చేరువ
◆ సమాజ భాగస్వామ్యంతో సాధ్యం

ఒక్క అడుగు అభివృద్ధి వైపు.. ఇదీ బోధన్ మండలం ఎరాజ్‌పల్లి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన మన గ్రామం-మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ నినాదం. ఈ నినాదంతో ఏర్పాటైన సంస్థ ఎంతో మందిని ఆలోచింపజేసే కార్యక్రమాన్ని చేపట్టింది. తమ ఊరిలోని బడిలో విద్యార్థులు సాంకేతిక విద్య నేర్చుకోవడానికి కంప్యూటర్లు సమకూర్చడానికి వారు వేసిన తొలి అడుగు ప్రభుత్వ బడుల్లోని అందరికీ ఆచరణీయ మార్గం చూపిస్తుంది. ప్రభుత్వం కంప్యూటర్లు సమకూరిస్తే బోధకులు లేరని వందల కంప్యూటర్లు మూలనపడేశారు. కానీ తమ ఊరి పాఠశాలకు ప్రభుత్వం సరఫరా చేసిన కంప్యూటర్లు లేవని తెలుసుకుని విరాళంగా కంప్యూటర్లు అందించి గ్రామస్థులే బోధకులను నియమించుకుని విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేలా చేసుకున్నారు.

న్యూస్‌టుడే, బోధన్ పట్టణం

బోధన్ మండలం ఎరాజ్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ బడిలో చదువుకున్న వారిలో చాలా మంది వివిధ స్థాయిల్లో దేశ, విదేశాల్లో స్థిరపడ్డారు. తమకు అనువైనప్పుడల్లా ఏదో ఒక రూపంలో ఊరికి ఉపకారం చేయాలనే ఆలోచన వారిలో వేళ్లూనుకుంది. విద్య ప్రాధాన్యం తెలిసిన వారు బడిలోనే కార్యక్రమాలు చేయాలని పూనుకున్నారు. తోచిన విధంగా సాయం చేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. అయితే 2015-16 విద్యా సంవత్సరంలో గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు బడిలో విద్యార్థులకు శుద్ధజలం అందించడానికి ముందుకొచ్చారు. రంజన్లు ఏర్పాటు చేసి శుద్ధజలాన్ని పాఠశాలకు చేరే వరకు అయ్యే వ్యయాన్ని వారే భరించారు. ఇంకా ఏమైనా చేయాలనే ఆసక్తి ఉందని ప్రధానోపాధ్యాయుడు నాగయ్య ఎదుట అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

పరీక్షతో పాఠశాల అవసరాల గుర్తింపు

పూర్వ విద్యార్థుల మదిలో ఒక ఆలోచన వచ్చింది. అసలు మనకు తోచినట్లు లేదా ఎవరో చెప్పారని సాయం చేయడం కన్నా అసలు విద్యార్థులు కోరుకుంటున్నదేదో తెలుసుకుని వనరులు సమకూరిస్తే బాగుంటుందనుకున్నారు. అందుకు విద్యార్థులకు మీ పాఠశాల, బడిలో సమస్యలనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించారు. హుషారుగా పాల్గొన్న విద్యార్థులు తమ అవసరాలను ఆవిష్కరించారు. విద్యార్థులు రాసిన వ్యాసాల్లోని మొదటి పది ప్రధాన సమస్యలను యువకులు గుర్తించారు. అందులో మొదట తాగునీటి, రెండో స్థానంలో కంప్యూటర్ విద్య, మూడో స్థానంలో క్రీడా పరికరాలు తదితర సమస్యలు తెలిపారు. అప్పటికే తాగునీటి వసతి కల్పించడంతో ద్వితీయ స్థానంలో ఉన్న కంప్యూటర్ విద్యపై దృష్టి సారించారు. అప్పటికే గ్రామానికి వచ్చిన ప్రవాస భారతీయులు శశాంక్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డిలను సంప్రదించారు. వారిద్దరూ కలిసి రూ.లక్షను కంప్యూటర్లు సమకూర్చడానికి విరాళమిచ్చారు. ఈ నిధులు ఆరు కంప్యూటర్లు, ల్యాబ్ ఏర్పాటు చేయడానికి సరిపోయాయి. కానీ ఇరవై మంది విద్యార్థులున్న ఒక తరగతికి ఇవి సరిపోవని, మరో ఐదు కంప్యూటర్లు అవసరమవుతాయని ప్రధానోపాధ్యాయుడు నాగయ్య 2017 జనవరి 26న గణతంత్ర వేడుకల వేదికపై వెల్లబుచ్చారు. అక్కడే ఉన్న గ్రామ ప్రజాప్రతినిధులు, బడిలోని ఉపాధ్యాయులు ఒక్కొక్కరుగా ముందుకొచ్చి సాయం అందించారు. ఉపసర్పంచి రవి, విశ్రాంత ఉపాధ్యాయుడు విఠల్‌రెడ్డి, సాయారెడ్డి, భూంరెడ్డి, సంజీవ్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శైలశ్రీ, వసుంధర, రాంపుల్లారెడ్డి తదితరులు పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. మొత్తానికి ప్రస్తుతం 11 కంప్యూటర్లు విద్యార్థులు కంప్యూటర్ విద్యనభ్యసించడానికి అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు డిజిటల్ క్లాస్‌రూం, ల్యాబ్‌కు మరికొంత మంది నిధులు సమకూర్చారు.




బోధన్ మండలం ఎరాజ్‌పల్లి పాఠశాల



ఇక్కడ కనిపిస్తున్న ముసుగు కప్పేసిన కంప్యూటర్లు బోధన్ పట్టణంలోని తట్టికోట పాఠశాలలోనివి. ఇక్కడ దాదాపుగా నాలుగేళ్లుగా ఇవి ఇలా ముసుగు కప్పే ఉన్నాయి. ఒక్క కంప్యూటర్ మాత్రం డిజిటల్ తరగతి కోసం వినియోగించుకుంటున్నారు. ఇక్కడి విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమయ్యారు.

డిగ్రీ విద్యార్థినితో బోధన

కంప్యూటర్లు సమకూరినా బోధకులు లేకుండా వాటిని వినియోగించడం ఎలా అన్నది అందరి మదిలో ధర్మసందేహం. దాతల విరాళానికి సార్థకత చేకూరాలంటే అవి సమర్థంగా వినియోగించాలి. వేసవి సెలవుల్లో శిబిరం నిర్వహించి కంప్యూటర్ కోర్సు నిర్వహించారు. అనంతరం విద్యా సంవత్సరంలో కంప్యూటర్ బోధన కొనసాగించడానికి బోధకుడిని నియమించాలనుకున్నారు. గ్రామానికి చెందిన ఒక డిగ్రీ యువతి ఉదయం కళాశాలకు వెళ్లి మధ్యాహ్నం వచ్చి రోజు రెండు తరగతులు బోధించేలా ఏర్పాటు చేశారు. ఆమెకు వేతనం చెల్లించడానికి వసంత్ అనే వ్యక్తి ముందుకొచ్చారు.



ఇక్కడ కంప్యూటర్‌పై సాధన చేస్తున్న వీరు బోధన్ మండలం ఎరాజ్‌పల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు. గ్రామస్థుల చొరవతో అందుబాటులోకి వచ్చిన కంప్యూటర్లతో సాంకేతిక విద్య నేర్చుకుంటున్నారు.

అన్ని ప్రభుత్వ బడుల్లో ఈ ఆలోచన చేస్తే

ఉమ్మడి జిల్లాలో 263 ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం కంప్యూటర్లు సమకూర్చింది. దాదాపుగా ఐదేళ్లుగా బోధకుల నియామకాలు లేక వాటిని మూలనపడేశారు. ఒకట్రెండు కంప్యూటర్లను తమ కార్యాలయ పాలన కోసం వినియోగించుకుంటున్నారు. వాటిని వినియోగంలోకి తీసుకురావాలంటే ఉపాధ్యాయుల చొరవ కీలకంగా మారింది. గ్రామాలు, పట్టణాల్లో పాఠశాల పరిధిలో ఉన్న యువకులను భాగస్వామ్యం చేస్తే కంప్యూటర్ బోధన చేయడానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారుంటారు. లేదా ఎంతో కొంత వేతనమిచ్చి ఒక బోధకుడిని నియమించుకునే ఏర్పాట్లు చేసుకుంటే కంప్యూటర్లు వినియోగంలోకి వస్తాయి. విద్యార్థులకు సాంకేతిక విద్య అందితే హాజరు శాతం పెంచుకోవడానికి ఆస్కారమేర్పడుతుంది.

హాజరు శాతం పెరిగింది

- నాగయ్య, ప్రధానోపాధ్యాయుడు

గ్రామ యువకుల చొరవతో బడిలో కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులోకి వచ్చింది. విద్యార్థులు కంప్యూటర్ విద్య అభ్యసించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. హాజరు శాతం సైతం పెరుగుతోంది. అన్ని ప్రభుత్వ బడులకు గ్రామస్థుల సహకారం ఉంటే మరింత అభివృద్ధి చెందుతాయి.

మెరుగులద్దితే.. కళాఖండాలే..

చిత్రలేఖనంలో గన్నారం విద్యార్థి ప్రతిభ

న్యూస్‌టుడే, ఇందల్‌వాయి

చదివేది కార్పొరేట్ పాఠశాల కాదు. రూ.లక్షలు ఖర్చు చేసి శిక్షణ తీసుకోలేదు. కళాకారుల కుటుంబ వారసత్వం కాదు. కాదేది కవిత్వానికి అనర్హం.. కారెవరు కళాత్మక సృష్టికి అనర్హులన్న నానుడిని నిజం చేస్తున్నాడు గన్నారం ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థి ఎర్ర సాయికుమార్. స్నేహితులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చిన్నతనం నుంచి చిత్రలేఖనంపై ఆసక్తి పెంచుకున్నాడు. శిక్షణ తీసుకునే స్తోమత లేక మట్టిలోని ఈ మాణిక్యం బయటకు రావడం లేదు. శిక్షణ ఇప్పిస్తే మంచి కళాత్మాక చిత్రాలు గీసి, గ్రామానికి, రాష్ట్రానికి పేరు తీసుకువస్తానంటున్నాడు ఈ కుర్రాడు.

ఆకట్టుకునే దేవతాచిత్రాలు

కళలు భారతీయ జీవన విధానంలో అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. నేటికీ విదేశీయులు భారతీయ చిత్రసౌరభానికి ముగ్ధులవుతున్నారు. అదే క్రమంలో తెలంగాణలోని ఇందూర్ జిల్లాలో చారిత్రాత్మక విశేషాన్ని అలంకారంగా మల్చుకున్న ఇందల్‌వాయి మండలం గన్నారం గ్రామంలో జన్మించిన బాలుడు కళామతల్లి ముద్దుబిడ్డే అన్పిస్తుంది అతను గీసిన చిత్రాలు చూస్తే. సాయికుమార్ గీసిన గణపతి, శివుడు, హనుమంతుడు, బాలభీముడు వంటి చిత్రాలు అతని ప్రతిభకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టిగణపతులు సైతం తయారు చేస్తున్నాడు.

కుటుంబ నేపథ్యం..

సాయికుమార్ చిన్నతనంలోనే తండ్రి గంగాసాయిలు మరణించగా తల్లి లక్ష్మి సంరక్షణలో పెరుగుతున్నాడు. 7వ తరగతి చదువుతున్న చెల్లెలు ఉంది. ఇద్దరు పిల్లలను కష్టం మీద చదివిస్తున్న తల్లి లక్ష్మి కొడుకులో ప్రతిభ ఉందని తెలిసినా శిక్షణ ఇప్పించలేకపోతున్నానని ఆవేదన చెందుతున్నారు.



సాయికుమార్ గీసిన చిత్రాలు

నిమిషాల్లో గీస్తాడు

అరుగుల సత్యం, ఆంగ్ల ఉపాధ్యాయుడు



సాయికుమార్ నిమిషాల్లోనే చక్కని చిత్రాలు గీస్తాడు. ప్రతి మనిషిలో ఏదో ప్రతిభ ఉంటుంది. ఇతనికి బొమ్మలు గీయడమంటే చాలా ఇష్టం. అతని ప్రతిభను పాఠశాలలో అందరం మెచ్చుకుంటుంటాం. భవిష్యత్తులో గొప్ప కళాకారుడవుతాడు.

స్నేహితులే నా ధైర్యం

ఎర్ర సాయికుమార్, 10వ తరగతి



నా ప్రాణ స్నేహితులు ప్రవీణ్, నరేష్ ప్రోత్సాహంతోనే నాకు బొమ్మలు గీయడంపై ఇష్టం ఏర్పడింది. మా ఉపాధ్యాయులు వెన్నుతట్టి నడిపిస్తున్నారు. కాకపోతే నేను గీసిన చిత్రంలో తప్పొప్పులు చెప్పేవారు లేరు. ఎప్పటికైనా మంచి చిత్రకారుడు కావాలన్నదే నా లక్ష్యం.

నెట్‌బాలైనా.. బాల్ బ్యాడ్మింటనైనా.. తాడ్‌బిలోలి బాలికలే

గ్రామీణం నుంచి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు



అచ్చంపేట్ ఎమ్మెల్యే బాలరాజ్ చేతులమీదుగా జ్ఞాపిక అందుకుంటున్న క్రీడాకారులు

న్యూస్‌టుడే, తాడ్‌బిలోలి (రెంజల్)

గోదావరి తీరాన అదో మారుమూల గ్రామం. అక్కడ సరైన క్రీడా మైదానం కూడా లేదు. ఇక్కడి చిన్నారులు ఉన్న మైదానంలోనే క్రీడల్లో తర్ఫీదు పొంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభచాటి పాఠశాలతోపాటు గ్రామానికి, తల్లిదండ్రులకు గుర్తింపు తెచ్చి పెడుతున్నారు. వారే రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలి ఉన్నత పాఠశాల బాలబాలికలు. అండర్-14, 17 విభాగంలో బాల్‌బ్యాడ్మింటన్, నెట్‌బాల్ క్రీడల్లో జాతీయస్థాయిలో గడిచిన విద్యాసంవత్సరంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో రాష్ట్రం తరపున పాల్గొని ప్రతిభ చాటారు. వాటితో పాటు అథ్లెటిక్స్ క్రీడలైన షాట్‌పుట్, జావలిన్ త్రో, పరుగు తదితర క్రీడల్లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన క్రీడల్లో జిల్లా జట్టు తరపున పాల్గొని మండల ఘనత చాటారు తాడ్‌బిలోలి పాఠశాల విద్యార్థులు.

160 మంది తర్ఫీదు

గత ఆరేళ్లలో ఈ పాఠశాల నుంచి 160 మంది బాలబాలికలు వివిధ క్రీడాపోటీల్లో శిక్షణ పొందారు. ఇక్కడి క్రీడా ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి వారు క్రీడల్లో రాణించేలా రోజూ శిక్షణ ఇస్తూ దోహదపడుతున్నారు. స్థానికులు సైతం పలువురు క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. వారికి అవసరమైన క్రీడాదుస్తులు, పరికరాలు వితరణ చేస్తున్నారు. గ్రామానికి గుర్తింపు తేవాలనే ఆకాంక్షతో వారికి చేయూత అందిస్తున్నారు. వారి సహకారంతో ఇక్కడి బాలబాలికలు క్రీడల్లో రాణించి వారి నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెడుతున్నారు.

అండర్-17లో రాణింపు..

- గంగాలత, పదో తరగతి

కిందటేడు నవంబరులో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో జరిగిన అండర్-17 బాలికల విభాగం బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో ఈ బాలిక రాష్ట్రజట్టు తరపున పాల్గొని ప్రతిభ చాటింది. ఇటీవల నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రెండో స్థానంలో నిలవడంలో కీలక భూమిక పోషించింది.



అంతర్జాతీయ స్థాయికి ఎదగడమే

- పూజిత, పదో తరగతి

జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని ఈ బాలిక ప్రత్యేక గుర్తింపు పొందింది. అండర్-17 విభాగంలో కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొని ప్రతిభచాటింది. వాటితో పాటు రాష్ట్రస్థాయి క్రీడల్లోనూ పాల్గొంది. జాతీయస్థాయి క్రీడల ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొంది అంతర్జాతీయ స్థాయికి ఎదగడమే తన లక్ష్యమంటోంది.



సౌకర్యవంతమైన మైదానం కావాలి

- కృష్ణమూర్తి, క్రీడా ఉపాధ్యాయుడు

మారుమూల గ్రామాల్లోని బాలబాలికలను క్రీడాకారులుగా తీర్చిదిద్దినప్పుడే వ్యాయామ ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేసినవారమవుతాం. తాను పని చేస్తున్న పాఠశాలలో ఈ ఆరేళ్ల కాలంలో వివిధ క్రీడల్లో 160 మందికి శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్ర, జాతీయస్థాయి జట్టులో ఆడే విధంగా తీర్చిదిద్దాను. వారు మరింత రాణించేలా అవసరమైన క్రీడా మైదానం లేదు. ఇరుకైన మైదానంలోనే శిక్షణ ఇవ్వాల్సి వస్తోంది. క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం అందుకు అవసరమైన మైదానాలు కేటాయించి వారు రాణించేందుకు దోహదపడాలి.



ఉద్యోగం సాధిస్తా..

- అక్షయ, 9వ తరగతి

క్రీడల్లో రాణించి ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తానంటోంది ఈ బాలిక. అండర్-14 విభాగంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో గత నవంబర్‌లో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన క్రీడల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొనడమే గాక నల్గొండ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొంది. జిల్లా జట్టు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడంతో కృషి చేసింది. ఇక్కడి క్రీడా ఉపాధ్యాయుడి శిక్షణ వల్లే తాము రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నామని చెబుతోంది.



రెండు క్రీడల్లో..

- ప్రమీల, పదో తరగతి

ఈ బాలిక అండర్-17 విభాగంలో నెట్‌బాల్‌తోపాటు రగ్బీ క్రీడల్లో సత్తా చాటింది. రంగారెడ్డి జిల్లాలో కిందటేడు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రెండో స్థానంలో నిలిపింది. డిసెంబర్‌లో సరూర్‌నగర్‌లో జరిగిన రగ్బీ క్రీడలో జిల్లా జట్టు నుంచి పాల్గొని మూడో స్థానం సాధించడంలో తనవంతు కృషినందించింది. క్రీడల్లో పాల్గొనడం ద్వారా చదువుల్లోనూ రాణించవచ్చని చెబుతోంది.



మీనా ప్రపంచం మూగబోయింది



భీమ్‌గల్ కస్తూర్బా పాఠశాలలో మీనా ప్రపంచం కార్యక్రమాన్ని ఆసక్తిగా వింటున్న విద్యార్థినులు (పాతచిత్రం)

- నిలిచిన రేడియో ప్రసారాలు
- అటకెక్కిన బాలికా సాధికారత

అజ్ఞానాంధకారాన్ని తొలగించేది.. విజ్ఞాన కాంతులు ప్రసరించేది.. నైతిక విలువలను పెంపొందింపజేసేది విద్య. వ్యక్తిగత అభివృద్ధి.. సమాజ ప్రగతి అక్షరాస్యతపైనే ఆధారపడి ఉంది. అక్షరాస్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతోంది. ఆ కార్యక్రమాల్లో ఒకటి 'మీనా ప్రపంచం'.. బాలిక సాధికారత సాధించాలంటే ముందుగా సమాజంలో మార్పు అవసరం. బాలికల పట్ల వివక్ష పోగొట్టడం, వారి ప్రవర్తనలో మార్పులు తీసుకురావడమే.. కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం మీనా ప్రపంచం మూగబోయింది.. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా రేడియో కార్యక్రమాలు ప్రసారం కావడం లేదు..

– భీమ్‌గల్, న్యూస్‌టుడే

ఉత్తర ప్రదేశ్‌లో మొదట రేడియో ద్వారా 'మీనాకి దునియా' పేరిట ప్రసారమైన ఈ కార్యక్రమం అక్కడి విద్యార్థులను ఎంతో ఉత్తేజపరిచింది. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజీవ్ విద్యామిషన్ ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. గత ఏడాది వరకు మీనా ప్రపంచం కార్యక్రమాలు ప్రసారాలు కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రసారం కావడం లేదు..

ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలు

■ ప్రాథమిక పాఠశాలలు - 1,576
■ ప్రాథమికోన్నత పాఠశాలలు - 276
■ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు - 478
■ మొత్తం విద్యార్థులు - 2.40 లక్షలు

కార్యక్రమ ముఖ్య లక్ష్యం

విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపడం, బాలిక సాధికారత కల్పన.. పరస్పరం సహాయ సహకారాలు... స్నేహ పూరిత పాఠశాల.. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

ప్రసారాల వివరాలు

ఆట పాటలతో కూడిన రేడియో ధారావాహిక కార్యక్రమం 'మీనా ప్రపంచం'.. ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మీనా ప్రపంచం అనే సరికొత్త కార్యక్రమం 2012 అగస్టు 5న అమల్లోకి వచ్చింది. 6, 7, 8 తరగతులు చదివే విద్యార్థులకు కొత్తగా రేడియో పాఠాల ద్వారా సులభతరమైన శైలిలో ఆసక్తి కలిగేలా వినోదాత్మకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతి రోజు ఉదయం 11.45 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 15నిమిషాల పాటు విద్యార్థులకు రేడియో ద్వారా పాఠాలు వినిపిస్తారు. అనంతరం ఉపాధ్యాయులు వివిధ అంశాలపై ప్రశ్నలు వేసి వారిలో దాగి ఉన్న విషయ పరిజ్ఞానం తెలుసుకుంటారు. ధారావాహిక ప్రారంభమయ్యే 15నిమిషాల ముందు అంతకు ముందు రోజు ప్రసారమైన పాఠాలపై ప్రశ్నలు వేయడం, ధారావాహిక పూర్తయిన అనంతరం పాఠాలపై ప్రశ్నలు వేయడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న విషయ పరిజ్ఞానం రాబడతారు.

మీనా ప్రపంచం ప్రతి కార్యక్రమం మూడు భాగాలుగా ఉంటోంది. మొదటి భాగంలో మీనా కథ.. రెండో భాగంలో అందరూ పాడగలిగేలా ఒక పాట.. మూడో భాగంలో విద్యార్థులతో ఆట, పాట, పజిల్, క్విజ్ లేదా ఏదైనా ప్రత్యేక కృత్యం చేయడం.. 45నిమిషాల పాటు సాగే ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొంటారు.

పాఠాలు వినడానికి ఆసక్తిగా ఉండేది..



రేడియో ద్వారా ప్రసారమవుతున్న పాఠాలు చాలా ఆసక్తి కరంగా ఉండేవి. పాఠాలు చాలా సులభంగా అర్థమవుతాయి.. ఆట పాటలతో పాటు మరెన్నో విషయాలను బోధించేవారు. ప్రస్తుతం కార్యక్రమం రావడం లేదు..

- బి.పూజిత, తొమ్మిదో తరగతి విద్యార్థిని

తెలియని విషయాలు తెలిసేవి



మీనా ప్రపంచం ద్వారా ఎన్నో తెలియని విషయాలు తెలిసేవి. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతి రోజు 15నిముషాల పాటు పాఠాలు చెప్పే వారు. ఒక్కో రోజు ఒక్కో కొత్త అంశంపై పాఠాలు బోధించేవారు. మేమంతా రేడియో చుట్టూ కూర్చొని పాఠాలు విని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకునే వాళ్లం. మీనా ప్రపంచం కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలి.

- తేజస్విని, తొమ్మిదో తరగతి

పునః ప్రారంభించాలి..



మీనా ప్రపంచం బాలికాసాధికారత దిశగా సమాజంలో మార్పును తీసుకు రావడానికి ప్రవేశపెట్టిన మంచి కార్యక్రమం.. ముఖ్యంగా బాలికలపై వివక్షను పోగొట్టేందుకు వారిలో మార్పును తీసుకు రావడమే లక్ష్యంగా కొనసాగింది. విద్యార్థులు కూడా ఎంతో ఆసక్తిని చూపేవారు. మీనా ప్రపంచం కార్యక్రమాన్ని ప్రభుత్వం తిరిగి ప్రవేశపెట్టాలి.

- అనితారాణి, ఉపాధ్యాయురాలు, బడాభీమ్‌గల్

విద్యార్థులకు ఉపయోగకరం..

మీనా ప్రపంచం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండేది.. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వినేవారు. ప్రసారాలు ఎందుకు ఆగిపోయాయో తెలియదు. **- డి.స్వామి, ఎంఈవో**



మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు కె.రమ

కేసీఆర్ పాలనలో ప్రజాస్వామ్య హక్కులకు భంగం

ఆర్మూర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకురాలు రమ విమర్శించారు. ఆదివారం ఆమె ఆర్మూర్‌లోని న్యూడెమోక్రసీ కార్యాలయం కుమార్‌నారాయణ భవన్‌లో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. పీవైఎల్ ప్రతినిధులకు తరగతులు బోధించడానికి న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకురాలు రమ ఆర్మూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తెరాస ప్రభుత్వం హామీలను విస్మరించిందని, ప్రశ్నించే గొంతులను నులిమేసే వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూపంపిణీ చేస్తామని, జిల్లాలోని నిజాం చక్కర కర్మాగారాన్ని స్వాధీనం చేసుకుంటామని చెప్పి ఇంతవరకు చేయలేదని, దళితులు, గిరిజనులకు భూపంపిణీ చేయకపోగా, ప్రాజెక్టుల నిర్మాణం, హరితహారం పేరిట పోడు చేసుకుంటున్న గిరిజనుల భూములను స్వాధీనం చేసుకుంటుందని విమర్శించారు. అమరుల స్ఫూర్తియాత్ర నిర్వహిస్తున్న కోదండరాంను, ఐకాస నేతలను అరెస్టు చేయించడం, యాత్రపై దాడులు జరిపించడం ద్వారా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు. పీవైఎల్ రాజకీయ శిక్షణా తరగతులలో భాగంగా ఆమె ప్రతినిధులకు మార్క్స్ జీవితచరిత్రను బోధించారు. టీపీటీఎఫ్ నాయకుడు పోచయ్య జీఎస్టీ పన్నుల విధానాలను వివరించారు. ఈ శిక్షణ తరగతులకు పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ అధ్యక్షత వహించారు. పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశెట్టి సాయరెడ్డి, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌలస గోవర్ధన్, ఉపాధ్యక్షులు వి.సూరిబాబు, సత్యం, దేవస్వామి, సహాయ కార్యదర్శి రావుట్ల రమేష్, నాయకులు నారాయణ, రమేష్, భాస్కర్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాల వారీగా డీఎస్సీ నిర్వహించాలి

హాసాకొత్తూర్(కమ్మర్‌పల్లి), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ప్రకటనను ఉమ్మడి జిల్లాల వారీగా జారీ చేయాలని డీఎస్సీ అభ్యర్థుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుందారం శ్రావణ్ అన్నారు. కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్‌లో ఆదివారం జరిగిన డీఎస్సీ అభ్యర్థుల సంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్త జిల్లాల వారీగా ప్రకటన జారీ చేస్తే ఉపాధ్యాయుల ఖాళీల సంఖ్య తగ్గిపోయి నిజామాబాద్ జిల్లా నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 4 లక్షల మంది నిరుద్యోగులు గత మూడేళ్లుగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 14 వేల మంది విద్యావలంటీర్లు పనిచేస్తుంటే కేవలం 8 వేల పోస్టులు ఖాళీగా చూపడం సరికాద ని, ఇకనైనా ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం జరిగేలా డీఎస్సీ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో పెద్ది సురేష్, సచిన్, రాజశేఖర్, సతీష్, శివ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



హాసాకొత్తూర్‌లో మాట్లాడుతున్న కుందారం శ్రావణ్



ఉప్లూర్‌లో ఎండిపోయిన సోయాబీన్‌ను పరిశీలిస్తున్న ఏలేటీ మల్లికార్జున్‌రెడ్డి

రైతులను ఆదుకోవాలి

ఉప్లూర్(కమ్మర్‌పల్లి), న్యూస్‌టుడే: కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో సాగునీరు లేక ఎండిపోయిన పంటలను బాల్కొండ నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఏలేటీ మల్లికార్జున్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ఎండిన సోయాబీన్, మొక్కజొన్న, వరి పంటలను చూశారు. సంబంధిత రైతులతో మాట్లాడారు. వర్షం లేక సోయాబీన్ పూర్తిగా పోయిందని, మొక్కజొన్న గింజ దశలో దెబ్బతిందని, వరి పొలం నీళ్లు లేక పగుళ్లు ఏర్పడి ఎండుతోందని బాధిత రైతులు నాయకుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి ఖర్చులు దక్కే పరిస్థితి లేదని వాపోయారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ ఎండిన పంటలపై ప్రభుత్వం సర్వే చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కాకతీయ, లక్ష్మీకాలువ ద్వారా నిరంతరం మూడు వందల క్యూసెక్కుల నీటిని వదిలి రైతులను కరవు బారి నుంచి కాపాడాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నవాతె రంజిత్, కుంట భూమారెడ్డి, మల్లేష్‌యాదవ్, కొత్తపల్లి లక్ష్మీనర్సయ్య, బద్దం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంతమల్లన్నకు నైవేద్యాల సమర్పణ

వేల్పూర్, న్యూస్‌టుడే: అంక్సాపూర్‌లోని సంతమల్లన్న గుట్టపైన ఆదివారం భక్తులు పోటెత్తారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రతి ఏటా చివరి ఆదివారం సంత మల్లన్నస్వామికి భక్తులు నైవేద్యాలు సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా అంక్సాపూర్, కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్, వేల్పూర్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో స్వామి పాదాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. పంటలు బాగా రావాలని ప్రత్యేక పూజలు చేశారు.



అంక్సాపూర్ సంతమల్లన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

పరిశీలన

పల్లె ముంగిట నిర్లక్ష్యహారం..



- పలుచోట్ల నాటకుండా వదిలేసిన మొక్కలు
- ఎండిపోతున్నా పట్టించుకోని వైనం
- సుమారు రూ.10కోట్ల మొక్కలు వృథా

ప్రతి గ్రామ పంచాయతీలో 40వేల మొక్కలు నాటడం లక్ష్యం.. జిల్లాలో 323 గ్రామ పంచాయతీల్లో 1.35 కోట్ల మొక్కలు నాటేందుకు ప్రణాళిక. . ఒక్కో మొక్కను పెంచి నాటేందుకు దాదాపుగా రూ.27 ఖర్చు..సుమారుగా రూ.38.3 కోట్లు వ్యయం చేసి బీడు భూములు, అటవీ ప్రాంతాలకు పచ్చలహారం వేయాలనుకున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. కామారెడ్డి జిల్లాలోని 22 మండలాల్లో 90లక్షల మొక్కలు నాటినట్టు లెక్కలు చూపిస్తున్నారు.. చూపిన ప్రతీ పంచాయతీ లెక్కల్లోనూ మాయ చేశారు. దాదాపుగా 30-40శాతం మొక్కలను నాటకపోవడమో..నాటినా రక్షించక పోవడంతో వృథా అయిపోయాయి.దీంతో సుమారుగా రూ.10 కోట్ల డబ్బు వృథా అయిపోయింది.

నిజాంసాగర్, న్యూస్‌టుడే

జిల్లాలో రెండు డివిజన్‌లుగా విభజించి హరితహారం కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి డివిజన్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో 45 నర్సరీలు, ఉపాధి హామీ పథకంలో 16 నర్సరీలను ఏర్పాటు చేసి 53.94లక్షల మొక్కలను సిద్ధం చేశారు. బాన్సువాడ డివిజన్‌లో 35 అటవీ శాఖ నర్సరీలు, 25 ఉపాధి హామీ నర్సరీలను ఏర్పాటు చేసి కోటి మొక్కలను సిద్ధం చేశారు.

➠ జిల్లాలో మొత్తం 1.50కోట్ల మొక్కలను ఆయా నర్సరీలలో సిద్ధం చేయగా 1.35 కోట్ల మొక్కలను నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అధికారులు మాత్రం ఇప్పటి వరకు 90లక్షల మొక్కలు నాటామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. నాటిన మొక్కల కంటే వృథాగా పారవేసిన మొక్కలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అంతే కాకుండా నర్సరీలలోనే సింహభాగం మొక్కలు పనికిరాకుండా పోతున్నాయి.

➠ జిల్లాలోని 323 పంచాయతీలలో 40వేల మొక్కల చొప్పున నాటేందుకు సన్నాహాలు చేశారు. ఉపాధి కూలీలకు లక్ష్యాలను ఇచ్చారు.

➠ పంట పొలాల్లో ఒక మొక్క నాటేందుకు గుంత తీస్తే రూ.17.81, రవాణా కోసం రూ.0.46, నాటేందుకు రూ.3.55లు, నాటిన మొక్కను సంరక్షించేందుకు ప్రతి నెలకు రూ.5.00 అందజేస్తున్నారు.

➠ గతంలో నాటిన మొక్కల సంరక్షణకు ఉపాధి కూలీలను ఏర్పాటు చేశారు. ఈసారి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోలేదు. కొన్నిచోట్ల ఎండుముఖం పట్టాయి. అటవీ ప్రాంతాలలో నాటిన మొక్కలు పశువులకు ఆహారంగా మారిపోయాయి. ప్రభుత్వ కార్యాలయాలలో నాటిన మొక్కలకు కంచెలు ఏర్పాటు చేయక పోవడంతో అవీ కనిపించడం లేదు.



ఈ చిత్రంలో కనిపిస్తున్నది మద్నూర్ మండంలోని మేనూర్ శివారుకు చెందినవి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో గ్రామ శివారులో మొక్కలు ఇలా పారవేశారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్నది మద్నూర్ మండలంలోని తడిహిప్పర్గా గ్రామానికి చెందినవి గ్రామంలో మొక్కలు నాటేందుకు తీసుకు వచ్చిన మొక్కలను ఇలా నాటకుండానే వదిలేశారు.

లక్ష్యానికి మించి పెంచడం వల్లే

బాన్సువాడ అటవీ శాఖ రేంజీ పరిధిలోని నర్సరీల్లో 43.43లక్షల మొక్కలు సిద్ధం చేశాం. ఇప్పటి వరకు 23 లక్షల మొక్కలు మాత్రమే తరలించారు. ఇంకా ఆయా నర్సరీల్లో 20 లక్షల మొక్కలు ఉన్నాయి. వర్షాలు లేకపోవడంతో మొక్కలు నాటే కార్యక్రమం నిలిపివేశారు. ప్రస్తుతానికి నర్సరీలలోనే మిగిలిన మొక్కలు ఉన్నాయి. **- గంగాధర్, బాన్సువాడ రేంజీ అధికారి**



బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్‌కు చెందిన ఈచిత్రంలో మొక్కలను నాటకుండా వృధాగా పారవేసారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్నది మద్నూర్ బీర్కూర్ శివారుకు చెందినవి. అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటేందుకు తీసుకువచ్చి రహదారిపై ఇలా పారవేయడంతో అవి మేకలు తింటున్నాయి.

మొక్కగా మారేందుకు



నర్సరీలలో మొక్కగా మారేందుకు విత్తనం నాటినప్పటి నుంచి ఖర్చు పెట్టాల్సిందే. ఒక్కో మొక్కకు రూ.60 నుంచి 70 ఖర్చు అవుతుంది. నల్లమట్టి, ఇటుక, ఎర్రమట్టిని బాగా మిశ్రమం చేసి వాటిని పొడిగా మార్చిన అనంతరం పాలిథిన్ సంచిలో నింపి వాటిలో విత్తనం నాటితే 11 రోజుల్లో మొక్కగా ఎదుగుతుంది. పాలిథిన్ సంచికి రూ.0.67లు, మట్టి ఇతరత్రా కలిపి రూ.2లు ఖర్చు అవుతోంది. నర్సరీలలో ఈ పద్ధతిని జనవరిలో ప్రారంభిస్తే జులై వరకు నిర్వహిస్తారు. ఉదాహరణకు లక్ష మొక్కలు పెంపకం చేసే నర్సరీలో నర్సరీ నిర్వాహకుడికి నెలకు రూ. 3వేలు, వాటిని సంరక్షించేందుకు నలుగురు కూలీలను ఏర్పాటు చేశారు. ఒక్కో కూలీకి రూ.198 చొప్పున ప్రతి రోజు రూ.792 చెల్లిస్తారు. ఈ విధంగా ఏడు నెలల పాటు కూలీ చెల్లిస్తారు. మొక్కల మధ్యలో పిచ్చిమొక్కలు, పచ్చిగడ్డి తొలగించేందుకు ప్రతి రోజు నలుగురు కూలీలకు ఒక్కొక్కరికి రూ.190 చొప్పున రూ.760 ప్రతి రోజు చెల్లించారు.





ఇది సాక్షాత్తు కామారెడ్డి జిల్లా కలెక్టర్ వెళ్లే దారి..ఇక్కడ మొక్కలు పెట్టేందుకు గుంతలు తీశారు కానీ మొక్కలు నాటలేదు



కామారెడ్డి-నిజామాబాద్ రోడ్డు పక్కన నాటిన మొక్కలు చూస్తే ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే..రోడ్డుకు పక్కనే మొక్కలు పెట్టారు..రోడ్డు విస్తరణ చేస్తే ఒక్క మొక్క చెట్టుగా పెదిగే అవకాశం ఉండదు..



కామారెడ్డి ప్రధాన రహదారి మధ్యలో మొక్కలు నాటేందుకు తీసిన గోతులివి..ఇంతవరకు మొక్కలు పెట్టలేదు..

నీలి మేఘమా.. చినుకు రాల్చవూ..!



కామారెడ్డి జిల్లాకేంద్రంలో ఆదివారం ఆకాశంలో మేఘావృతమైనా చినుకు రాల్చలేదు. నిత్యం మేఘాలు దట్టంగా ఆవహించినా వర్షాలు కురియడం లేదు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఆశించిన వర్షాలు కురియకపోవడంతో జిల్లా కేంద్రవాసులు నిరాశలో ఉన్నారు.

క్లిక్... క్లిక్

– న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

ఏకమయ్యారు.. రోడ్డు బాగు చేసుకున్నారు

పెద్దశక్కర్గ, (మద్నూర్) న్యూస్‌టుడే: అధ్వానంగా ఉన్న రోడ్డును ఎవరో వచ్చి బాగు చేస్తారని ఎదురు చూడకుండా అందరు ఏకమయ్యారు. తలా కొంత డబ్బు పోగుచేసి సమష్టిగా ముందుకు వచ్చారు. ఆదివారం మండలంలోని పెద్దశక్కర్గ గ్రామ వాసులు కలసి కట్టుగా ఉండి గ్రామం నుంచి రెండు కిలోమీటర్లు సోనాల చౌరస్తా వరకు ఉన్న మట్టి రోడ్డును ట్రాక్టర్లతో మొరం తీసుకువచ్చి బాగుచేసుకున్నారు. ఈ మార్గంలో రైతులకు సంబంధించి వ్యవసాయ భూములు అధికంగా ఉన్నాయి. అయితే రోడ్డు బాగాలేకపోవడంతో కాలిబాటన కూడ నడవలేని పరిస్థితి ఉండేది. గుంతలు పడి ఎడ్ల బండి సైతం నడవలేని విధంగా మారింది. దీంతో భూములకు వెళ్లాలన్న, ఎరువులు, పండించిన పంటలు తీసుకురావాలన్న ఇబ్బందులు పడేవారు. దీంతో రైతులందరు ఏకమై ఆలోచించారు. రోడ్డును ఎలాగైనా బాగుచేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం అందరు కలసి ట్రాక్టర్లతో మొరం వేసి చదును చేసుకున్నారు. రహదారికి ఇరువైపుల ఏపుగా పెరిగిన ముళ్లపొదలను సైతం తొలగించారు. ఈ రోడ్డు నిర్మాణంలో స్థానిక సర్పంచి బాబురావు, ఎంపీటీసీ సభ్యుడు హన్మంత్‌రావు, మార్కెట్ వైస్ ఛైర్మన్ శంకర్‌రావు, రాము, మారుతి, హన్మంతు, గంగాధర్, నాగ్‌నాథ్ తదితరులు ఉన్నారు.



రోడ్డు చదును చేసుకుంటున్న స్థానికులు



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.



ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

- ☆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

- ☆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పుర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం

బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం

సి) పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.

డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.

ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.

ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ☆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- ☆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- ☆ కరెన్సీ జారీకీ రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- ☆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- ☆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ

బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం

సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం

డి) ఆదాయ అసమానతలు తగ్గించడం

ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం

ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం

జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- ☆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- ☆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు Jobs

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేది: 18 **ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tgtwgurukulam.telangana.gov.in**

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$
Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):
Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):
Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are

Mail your feedback to..
pratibhadesk@eenadu.net



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Seminar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా మురారీ!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!



ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.

శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం



- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది
- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!
- దండెం రాజయ్య, డోర్నకల్

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.
- ఎం. లింగమూర్తి, నల్లగొండ

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?
- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA,
MUKUNDA,
HRSHIKESHA,
MADHAVA,
MURLIDHARA,
ACYUTA,
DAMODARA,
MADHUSUDAN

జవాబులు: చిలిపిప్రశ్న: గంగా! చెప్పగలరా: మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

అంబారిపేటలో స్వచ్ఛభారత్

అంబారిపేట(దోమకొండ),న్యూస్‌టుడే: దోమకొండ మండలం అంబారిపేటలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణతో పాటు, కాలనీలో చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో సర్పంచి కుంట గంగవ్వ, గ్రామ కార్యదర్శి ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



గడ్డిని తొలగించేందుకు మందు పిచికారి చేస్తున్న సిబ్బంది

విద్యుదాఘాతంతో చెరకు తోట దగ్ధం

మాచారెడ్డి, న్యూస్‌టుడే: మాచారెడ్డి మండలం వాడి గ్రామంలో విద్యుదాఘాతంతో ఆదివారం చెరకు తోట దగ్ధమైంది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన పెద్దొల్ల నడిపి రాజిరెడ్డి అనే రైతుకు చెందిన చెరకు తోట కాలిపోయింది. చెరకు తోట పైనుంచి వెళ్లిన విద్యుత్తు తీగలు జంపర్ల వద్ద మంటలు చెలరేగడంతోనే ఈ అగ్ని ప్రమాదం జరిగిందని గ్రామస్థులు చెప్పారు. బాధిత రైతుకు పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

బహిరంగంగా మద్యం తాగిన నలుగురిపై కేసు

మాచారెడ్డి, న్యూస్‌టుడే: మాచారెడ్డి మండలం పాల్వంచ మర్రి వద్ద బహిరంగంగా మద్యం తాగుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఇందులో ఇద్దరు వాడి గ్రామస్థులుండగా.. మిగిలిన మరో ఇద్దరు ఇతర గ్రామాలకు చెందిన వారున్నారని చెప్పారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో..., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

TTD SVBC

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV

ఉదయం: 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు

ఉదయం: 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

maa

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO

ఉదయం: 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

పత్తిని ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లు - నివారణ చర్యలు

ప్రస్తుతం పత్తిని ఆశిస్తున్న తెగుళ్లను గుర్తించి, నివారణకు చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ జే. హేమంత్ కుమార్, డాక్టర్ ఎన్. కిశోర్‌కుమార్ తెలిపారు.

వేరుకుళ్లు తెగులు: భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు, వర్షం బాగా పడి ముంపునకు గురైనప్పుడు ఈ తెగులు వ్యాప్తి చెంది, లేతాకులు పసుపు రంగుకు మారి ఎండిపోతాయి. ఈ తెగులు పంట అన్ని దశల్లో ఆశిస్తుంది. అర్ధంతరంగా మొక్క పూర్తిగా ఎండిపోవటం దీని లక్షణం. ఒక్క రోజులోనే మొక్క ఎండిపోతుంది. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన మొక్కలు పొలంలో గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు, ముందు జాగ్రత్త చర్యగా.. వేసవి కాలంలో పొలాన్ని లోతుగా దున్నాలి. పొలంలో సేంద్రియ పదార్థాన్ని, పశువుల ఎరువును ఎక్కువగా వాడాలి. సిఫారసు మేరకు పొటాష్ ఎరువులను తప్పక వాడాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండజిమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండాజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ నేలపై పోయాలి. అంతర పంటల సాగుతో కూడా తెగులు తీవ్రతను తగ్గించవచ్చు. పత్తి విత్తే సమయాన్ని మార్చి కూడా తెగుళ్ల బారి నుంచి పంటలను కాపాడుకోవచ్చు.

ఎండు తెగులు: పత్తిని ఆశించే ఎండు తెగులుకు ఫ్యుజేరియం, వర్టిసీలియం వంటి శిలీంధ్రాలు ప్రధాన కారణం. పంటను ఫ్యుజేరియం వడలు తెగులు ఆశించినప్పుడు తెగులు సోకిన మొక్కల ఆకులు వాడిపోయి మొదట ఈనెల మధ్య పసుపు రంగుకు తర్వాత ఎర్రగా మారి ఆకుల కింది నుంచి పైకి ఎండుకుంటూ రాలిపోతాయి. ఈ తెగులు పుష్పించే దశలో ఎక్కువగా కన్పిస్తుంది. కాండాన్ని చీల్చి చూస్తే లోపల నల్లని బూజుతో చారలు కన్పిస్తాయి.

ఆకుమచ్చ తెగులు: పత్తి పంటను ఆశించే తెగుళ్లలో ఆకుమచ్చ తెగులు ప్రధానమైనది.



పత్తి ఆకుపై బ్యాక్టీరియా తెగులు మచ్చలు

ఆల్టర్‌నేరియా, సెర్కోస్పోరా, హెల్మింథోస్పోరియం, శిలీంధ్రజాతులు, జాంతోమోనాస్ ఆకుముడత బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు, బ్యాక్టీరియా ఆకుమాడు తెగులు ప్రధానమైనవి.

ఆల్టర్‌నేరియా ఆకుమచ్చ తెగులు: ఆశించిన మొక్కల ఆకుల మీద గోధుమరంగు మచ్చలు వలయాకారపు సుడులుగా ఏర్పడతాయి. తెగులు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు తర్వాత దశలో కాయల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి.

సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు: ఆకుల మీద ముదురు గోధుమ రంగులో గుండ్రని మచ్చలు ఏర్పడి చుట్టూ ఎరుపు రంగు కలిగి మధ్యభాగం తెల్లగా ఉంటుంది. ఈ తెగులు ఎక్కువగా ముదురు ఆకుల మీద పంట చివరి దశలో కన్పిస్తుంది.

హెల్మింథోస్పోరియం ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకుల మీద తేలికపాటి గోధుమరంగు గుండ్రని మచ్చలు ఏర్పడి, మధ్య భాగం బూడిద రంగుతో, చుట్టూ ఎర్రటి అంచులు ఏర్పడతాయి. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన ఆకుల మధ్యలో ఆకారం లేనటువంటి తూటాల వంటి రంధ్రాలతో రాలిపోతాయి.

ఆకుమచ్చ తెగుళ్ల అదుపు: తెగులు ఆశించిన భాగాలను పీకి నాశనం చేయాలి. లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా కాప్టాన్ + హెక్సాకొనజోల్ 1 గ్రా. 2-3 సార్లు 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. పొలాన్ని ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలి. తప్పనిసరిగా నత్రజని పొటాష్ ఎరువులను సిఫారసు మేరకు అందించాలి.

బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు: మొక్క వివిధ దశల్లో వివిధ రూపాల్లో కన్పిస్తుంది. ఆకులపై కోణీయాకారంలో నూనె రంగు మచ్చలు ఏర్పడి తర్వాత నల్లగా మారి మూడో దశలో ఆకుల ఆనెల ద్వారా తెగులు వ్యాపించి నల్లగా మారుతుంది. తెగులు ఉధృతంగా ఉన్నప్పుడు కొమ్మలకు కూడా వ్యాపించి కొమ్మలు నల్లగా మారతాయి. దీనినే బ్లాక్ ఆర్మ్ అని పిలుస్తారు. తెగులు ఉధృతి ఎక్కువైతే ఆకు పండి రాలిపోతుంది. తెగులు పువ్వులకు, కాయలకు సోకినప్పుడు పరిపక్వత చెందకుండానే రాలిపోతాయి.

ఈ తెగులు నివారణకు.. తెగులు సోకిన మొక్కలను, పీకి నాశనం చేయాలి. పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. కిలో విత్తనానికి 10 గ్రా. సుడోమోనాస్ ఫ్లోరెసెన్స్‌తో విత్తనశుద్ధి చేయాలి. ఉధృతిని బట్టి 3-4 సార్లు 15 రోజుల వ్యవధిలో 10 లీ. నీటికి స్ట్రెప్టోసైక్లిన్ లేదా పోషామైసిన్ 1 గ్రా., + కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. కలిపి పిచికారీ చేయాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

ఒక విద్యార్థి ఉత్తమంగా రాణించాలన్నా.. ఉన్నత స్థాయికి ఎదగాలన్నా.. ఉపాధ్యాయులు ఉత్తమంగా ఉండాలి. అప్పుడే సదరు విద్యార్థికి మంచి భవిష్యత్తు అందించిన వారవుతారు. అలా ఉండాలంటే విద్యార్థుల మానసిక పరిస్థితి తెలుసుకోవడం, పాఠ్యాంశాలను బోధించడంలో మెళకువలను ప్రదర్శించడం, విద్యార్థుల సందేహాలను క్షణాల్లో తీర్చడం చేయాలి. వీటికి సంబంధించి బీఈడీ, డీఈడీ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు బీఈడీ , డీఈడీ అర్హత ఉండాలని నిబంధన పెట్టింది. గతంలో టెట్ ఉండాలనే నిబంధన పెట్టగా, తాజాగా బీఈడీ ఉండాలని తెల్చి చెప్పింది. గత విద్యా సంవత్సరం పరిశీలన బృందాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలను పరిశీలించింది. అయితే ఇందులో కేవలం 40 శాతం ఉపాధ్యాయులు మాత్రమే బీఈడీ ఉన్నవారు పని చేస్తున్నట్లు వెల్లడైంది. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




ఉపాధ్యాయ విద్య తప్పనిసరి

న్యూస్‌టుడే, నిజామాబాద్ విద్యావిభాగం

- ప్రైవేటు పాఠశాలల్లో అమలు..
- ఉమ్మడి జిల్లాల్లో ఉన్నవి 618
- సగానికిపైగా అర్హత లేనివారే..

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో డైస్ లెక్కల ప్రకారం 618 ప్రైవేటు పాఠశాలలున్నాయి. నిజామాబాద్‌లో 445, కామారెడ్డిలో 170 వరకు పాఠశాలలు ఉంటాయి. అలాగే రెండు జిల్లాల్లో కలిపి అనుమతి లేకుండా ఉన్న పాఠశాలలు మరో 50 వరకు ఉంటాయి. ముఖ్యంగా పూర్వ ప్రాథమిక, ప్రాథమిక తరగతులు బోధించే పాఠశాలలు ఎక్కువ సంఖ్యలో ఉంటాయి. వీటిలో కనీసం డిగ్రీ ఉత్తీర్ణత సాధించని ఉపాధ్యాయులు ఎందరో కనిపిస్తారు. కొన్ని పాఠశాలల్లోనైతే పదో తరగతి, ఇంటర్ అభ్యసించిన వారు ఉపాధ్యాయులుగా కొనసాగుతున్నారు.

జిల్లాలో అర్హులు 10 వేలు

రెండు జిల్లాలో ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారు సుమారు పదివేల మంది ఉన్నట్లు సమాచారం. ఇందులో బీఈడీ చేసిన వారు సుమారు 6 వేల మంది, డీఈడీ చేసిన వారు మరో 4 వేల మంది అభ్యర్థులుంటారు. ఇందులో కేవలం 40 శాతం మంది మాత్రమే ప్రైవేటు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నట్లు అధికారులే చెబుతున్నారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో 618 పాఠశాలలున్నాయి. ఇందులో కొన్ని పాఠశాలల్లో 20 నుంచి 30 మంది ఉపాధ్యాయులు, కొన్నింట్లో 50 మంది వరకు ఇలా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నియమిస్తారు. సాధారణంగా ఒక ప్రాథమిక పాఠశాలను నడిపించాలంటే(ప్రభుత్వ నిబంధనల ప్రకారం) సుమారు 15 మంది కచ్చితంగా అవసరం. ఇక ఉన్నత పాఠశాలనైతే 25 మంది అవసరం అవుతారు. ఈ లెక్కన చూసుకుంటే ఉమ్మడి జిల్లాల్లో సుమారు 16 వేల మంది ఉపాధ్యాయుల అవసరముంటుంది.

ప్రతి సంవత్సరం పరిశీలన

ప్రైవేటు పాఠశాలలకు గుర్తింపునివ్వడానికి, రెన్యూవల్ చేయడానికి విద్యాశాఖాధికారులు పరిశీలన చేస్తుంటారు. నిబంధనల ప్రకారం పాఠశాలల్లోని సౌకర్యాలు, ఆయా శాఖల అనుమతులు, మైదానాలు తదితర అంశాలతో పాటు ఉపాధ్యాయుల విద్యార్హతలను పరిశీలిస్తారు. కాని పరిస్థితిలో మార్పు రావడం లేదు. నిబంధనల ప్రకారం ప్రాథమిక తరగతులు బోధించే వారికి డీఈడీ, ఉన్నత తరగతులకు బోధించే వారికి బీఈడీ ఉండాలి. కాని అధికారులు పరిశీలనకు వెళ్లినపుడు ధ్రువపత్రాలు ఇతరులవి చూపించి సర్దుబాటు చేస్తున్నారు. పాఠశాలల్లో పాఠాలు బోధించేది మాత్రం డిగ్రీ, ఇంటర్ అర్హత ఉన్నవారే. అధికారులు కూడా అంత లోతుగా పరిశీలన చేయకుండా వెనక్కి వచ్చేస్తున్నారు.



కనీస విద్యార్హతలుండాలి

- రాజేశ్, జిల్లా విద్యాశాఖాధికారి

విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలంటే ఉపాధ్యాయులకు కనీస విద్యార్హతలు ఉండాలి. బీఈడీ, డీఈడీ ఉన్న ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందిస్తారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం గతేడాది టెట్ కచ్చితమని ఆదేశించింది. ప్రస్తుతం కేంద్రం బీఈడీ, డీఈడీ ఉండాలని సూచిస్తోంది.

సరైన వేతనాలు లేకే దూరం..

అర్హత ఉన్నవారికి ప్రైవేటులో సరైన వేతనాలు లేకపోవడంతో దూరంగా ఉంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు నెల వేతనం రూ.30 వేల నుంచి ప్రారంభమవుతుంది. కాని ప్రైవేటులో రూ.10 వేలకు మించి ఇవ్వడమే కష్టం. కొన్ని పాఠశాలల్లో మాత్రం అనుభవాన్ని బట్టి వేతనాలను ఇస్తుంటారు. ఇక నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు కూడా తమ ఆదాయంలో 50 శాతం ఉపాధ్యాయుల వేతనాలకు ఖర్చు చేయాలి. కాని ఎక్కడా అమలు కావడం లేదు.

2019 వరకు అవకాశం..

నిజానికి ప్రైవేటు పాఠశాలలు అనుమతి తీసుకున్నప్పుడే విద్యాశాఖ నిబంధనల ప్రకారం బీఈడీ, డీఈడీ అర్హత ఉన్నవారిని ఉపాధ్యాయులుగా చేర్చుకోవాలని చెబుతుంటారు. అలాగే ప్రతి విద్యా సంవత్సరం నోటీసులు అందచేస్తారు. కాని తూతూ మంత్రంగా కొనసాగుతుంది. అధికారులు పర్యవేక్షణ కూడా అంతంత మాత్రంగానే ఉండటంతో కనీసం డిగ్రీ కూడా అర్హత లేని ఉపాధ్యాయులు కొనసాగుతున్నారు. అయితే కేంద్రం తాజాగా అర్హత ఉన్నవారిని నియమించాలని సూచించింది. ప్రస్తుతం బోధన చేస్తున్న వారు 2019 వరకు బీఈడీ పూర్తి చేసుకునేందుకు అవకాశం కల్పించింది.



శ్రీమద్భాగవత ప్రవచనాలు వింటే రెట్టింపు పుణ్యం

కామారెడ్డి సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీమద్భాగవత ప్రవచనాలు విన్నవారికి పుణ్యక్షేత్రాలు దర్శించిన దానికంటే రెట్టింపు పుణ్యం లభిస్తుందని మహేశ్వర శర్మ పేర్కొన్నారు. కామారెడ్డి వివేకానంద కాలనీలోని సీతారామాంజనేయ ఆలయంలో ప్రవచనాలు ఆదివారం మధ్యాహ్నం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. సత్యం మాట్లాడాలని, అబద్ధం మాట్లాడొద్దని సూచించారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు సామూహికంగా ప్రవచనాలు వినాలని, సమైఖ్యత రాగాలన్ని వినిపించాలన్నారు. కార్యక్రమంలో వేద పండితుడు గన్నవరం ఆంజనేయశర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రవచిస్తున్న మహేశ్వర్ శర్మ

జిల్లాలో అక్కడక్కడ వర్షం

కామారెడ్డి, న్యూస్‌టుడే: జిల్లాలో అక్కడక్కడ వర్షం కురిసింది. ఆదివారం ఉదయం వరకు జిల్లాలో సగటు వర్షపాతం 6.2 మి.మీ.గా నమోదైంది. జిల్లాలో అత్యధికంగా నాగిరెడ్డిపేట మండలంలో 28.6 మి.మీ. కురిసింది. బాన్సువాడలో 10.0 మి.మీ., బీర్కూర్‌లో 12.8 మి.మీ., గాంధారిలో 5.4 మి.మీ., పిట్లంలో 10.6 మి.మీ., ఎల్లారెడ్డిలో 7.2 మి.మీ., నిజాంసాగర్‌లో 3.6 మి.మీ., కామారెడ్డిలో 2.4 మి.మీ., బిచ్కుందలో 1.0 మి.మీ., తాడ్వాయిలో 8.2 మి.మీ., లింగంపేటలో 10.8 మి.మీ., జుక్కల్‌లో 2.2 మి.మీ. వర్షపాతం నమోదైంది.